بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 3

సంచిక 22

వార్షిక చందా 500/-రూ॥

బదర్ తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

www.akhbarbadrqadian.in

31 మే 2018, 15 రమజాన్ 1439 హి.ఖ, 31 హిజ్రత్ 1397, హి.శ,


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ

وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاَنۡفِقُوۡا فِیۡ سَبِیۡلِ اللّٰہِ وَلَا تُلۡقُوۡا بِاَیۡدِیۡکُمۡ اِلَی التَّہۡلُکَۃِ ۚۖۛ وَاَحۡسِنُوۡا ۚۛ اِنَّ اللّٰہَ یُحِبُّ الۡمُحۡسِنِیۡنَ

" అల్లాహ్ మార్గమునందు ఖర్చు చేయుడు. చేతులారా వినాశనమును కోరి తెచ్చుకొనకుడు. మంచినే చేయుడు. నిశ్చయముగా ఉపకారము చేయువారిని అల్లాహ్ ప్రేమించును. " **(బఖర్ :196)**

**మనస్ఫూర్తిగా అమలు చేయనంత వరకు కేవలము నోటితో పలుకుట వ్యర్థమేనని భావించుము. ఎవడేని నా బోధనను మనస్ఫూర్తిగా అమలు పరచినచో రక్షించబడును. అల్లాహ్ ఇట్లనెను. ఇన్నీ ఉహాఫిజు కుల్లమన్ ఫిద్దార్.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

రెండవ సంకేతము:- ప్లేగ్ వ్యాధిని గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను. **వ ఇన్ మిన్ ఖర్యతిన్ ఇల్లా నహ్ను ముహ్లికూహా ఖబల యౌమిల్ ఖియామతి అవ్ ముఅజ్జిబ్హా** (బనీ ఇస్రాయిల్: 59). అల్లాహ్ తాలా దేశములో రైలు మార్గాలను కూడ సుగమం చేసినాడు. ప్లేగ్ వ్యాధిని కూడ వ్యాపింపజేశాడు. తద్వారా భూమ్యాకాశములు సాక్షులుగా నిలుచును. అందుకే దేవునితో పోరాడకుము. దేవునితో పోరాడము మూర్ఖత్వమనబడుతుంది. ఇంతకు ముందు అల్లాహ్ తాలా ఆదమ్‌ను ఖలీఫాగా నియమించుచున్నట్లు ప్రకటించగా దేవదూతలు అభ్యంతరమును వ్యక్తపర్చెను. కాని అల్లాహ్ తాలా వారి అభ్యంతరము వలన తన నిర్ణయాన్ని మార్చుకున్నాడా?. నేడు అల్లాహ్ తాలా రెండవ ఆదమ్‌ను సృష్టించునప్పుడు కూడ **అరద్‌తు అన్ అస్తఖ్‌లిఫ ఫఖలఖ్తు ఆదమ**అని తెలిపెను.అనగా నేను ఖలీఫాను నియమించాలని నిశ్చయించు కున్నాను. అందుకే ఈ ఆదమ్‌ను సృష్టించాను. ఇప్పుడు చెప్పండి మీరు దేవుని అభిప్రాయాన్ని అడ్డుకోగలరా?. ఎందుకు మీరు ఊహాభరిత విషయాల పొట్టును, చీలుకను ప్రవేశ పెట్టుచున్నారు. నమ్మకమైన మార్గమును ఎందుకు అవలంభించడం లేదు. పరీక్షించబడకుము. దేవుని అభిప్రాయమును అడ్డుకొనువారు ఎవరు లేరను విషయమును ఖచ్చితముగా గుర్తుంచుకొనుము. ఇలాంటి పోరాటాలు దైవభీతిని కల్గినవి కావు. ఆ ఒకవేళ ఏద్దైన సందేహము ఉన్నచో దాని నివృత్తికి నేను తెల్పిన మార్గము గలదు. నేను తెల్పినట్లుగా మానవ జాతిలోని నన్ను అనుసరించు ఒక వర్గాన్ని దేవుడు పొంది ప్లేగ్ వ్యాధి నుండి రక్షించునని దైవవాణి ద్వారా శుభవార్తను పొంది, దానిని ప్రచురించినట్లుగా మీరు కూడ మీ జాతి ప్రజల, మీ సోదరుల శ్రేయస్సు కొరకు మీ హృదయములో ఉన్నట్లుగా ప్లేగువ్యాధి నుండి రక్షించబడుదురని దేవుని నుండి విముక్తికి చెందిన సందేశమును పొంది నా వలే మీరు కూడ వార్త ప్రతికలలో ప్రచురించగలరు. తద్వారా దేవుడు మీకు అనుకూలముగానే ఉన్నాడని ప్రజలు విశ్వసించెదరు. మసీహ్ ద్వారనే విముక్తి లభించునని వారు ఎల్లప్పుడు ప్రచారం చేస్తుంటారు కావున ఈ అవకాశము క్రైస్తవులకు ఒక సువర్ణావకాశనబడును. కావున ఈ కష్ట కాలములో క్రైస్తవులను ప్లేగ్‌వ్యాధి నుండి కాపాడడం కూడ వారి బాధ్యతయే అగును. ఈ వర్గాలన్నింటిలో స్వీకరించబడిన వర్గమే ఆమోదయోగ్యమైన వర్గమగును. నేడు దేవుడు అందరికి ఒక అవకాశమునిచ్చెను. కావున అనవసరముగా భూమండలంపై వాదోపవాదాలు చేయకుండ తమ ఆమోదయోగ్యతను నిరూపించుకోవాలి. ఫలితముగా ప్లేగ్‌వ్యాధి నుండి రక్షించబడడమే గాకుండా వారి సత్యత కూడ నిరూపితమగును. ఇహపరలోకముల మోక్షకుడు మరియమ్మ కుమారుడైనా ఏసు అని ప్రచారము చేయు ఫాద్రిలపై ఈ బాధ్యత అధికముగా గలదు. ఒకవేళ వారు మరియమ్మ కుమారుడైనా ఏసునే ఇహపరలోకములకు అధికారి అని మనస్ఫూర్తిగా విశ్వసించినచో వారి త్రికరణ సిద్ధాంతము ద్వారా విముక్తి పొందు మార్గమును తప్పక నిరూపించవలెను. తద్వారా ఆంగ్లేయ ప్రభుత్వానికి కూడ చాలా మేలు కలుగును. తమ ధర్మమే సత్యమని విశ్వసించు బ్రిటీష్ ఇండియా జాతుల వారు తమ జాతి ప్రజలను వృద్ధి చేసుకోవడం కోసం, ప్లేగ్‌వ్యాధి నుండి రక్షించుకోవడం కోసం తాము విశ్వసించు దైవం నుండి లేదా ఏకేశ్వరుడిని కాకుండా ఇతరులను దేవుడిగా విశ్వసించు వారి నుండి ఈ కష్టజీవుల కోసం పైరవి చేయించగలరు, వారి నుండి ఒక ఖచ్చితమైన వాగ్దానమును తీసుకొని మేము ప్రచురించిన విధముగా ప్రకటణ రూపంలో ప్రచురించగలరు. ఈ విధానం మానవజాతి శ్రేయస్సుకు దొహద పడడమే గాకుండా, తమ ధర్మ సత్యతకు కూడ నిదర్శనముగా నిలుస్తుంది. ప్రభుత్వానికి చేయుతనిచ్చినట్లు అవుతుంది. తమ ప్రజలు ప్లేగ్‌వ్యాధి నుండి రక్షించబడాలని కాకుండా ప్రభుత్వం మరేమి ఆశించును. ఏ విధముగానైన రక్షించబడాలి. చివరిగా గుర్తుంచుకో వలసినదేమనగా పంజాబ్ మరియు భారతదేశములోని వివిధ ప్రాంతాలలో నివస్తున్న మా జమాఅత్ సభ్యులకు మేము ఈ ప్రకటణ ద్వారా టీకాలు వేయించు కోకూడదని తెలుపడం లేదు. ఏ ప్రాంతీయులను టీకాలు వేయించుకోవాలని ప్రభుత్వం ఒత్తిడి చేస్తుందో ఆ ప్రాంతీయులు తప్పకుండా టీకాలు వేయించుకోవాలి. ప్రభుత్వం పట్ల విధేయత చూపాలి. ఏ ప్రాంతీయులను వారి ఇష్టాఇష్టాలకు వదిలివేయునో వారు ఒకవేళ మా బోధనలపై పూర్తిగా అనుసరించ లేకపోవచున్నచో వారు కూడ తప్పకుండా టీకాలు వేయించుకోవాలి. తద్వారా వారు మోసపోకుండా ఉండగలరు, ఆపై తమ దుస్థితి వలన దేవుని వాగ్దానం పట్ల ఇతరులకు అపోహ కలుగకుండా కారకులగుదురు. ఒకవేళ ఏ బోధనలను అనుసరించినచో ప్లేగ్‌వ్యాధి నుండి కాపాడబడుననే ప్రశ్న తలెత్తినచో నేను ఆ బోధనలను సంక్షిప్త రూపంలో కొన్ని పుటలలో ఇక్కడ లిఖిస్తున్నాను.

**మా బోధన.**

మనస్ఫూర్తిగా అమలు చేయనంత వరకు కేవలము నోటితో పలుకుట వ్యర్థమేనని భావించుము. ఎవడేని నా బోధనను మనస్ఫూర్తిగా అమలు పరచినచో రక్షించబడును. అల్లాహ్ ఇట్లనెను. **ఇన్నీ ఉహాఫిజు కుల్లమన్ ఫిద్దార్.** అనగా నీ గృహ నాలుగు గోడల మధ్య నున్న ప్రతి వానిని నేను రక్షిందును. అతడు నా గృహమునందు ప్రవేశించును. అనగా ఈ మట్టి గోడల మధ్యేకాక నా ఆధ్యాత్మిబక బోధనను స్వీకరించి మనస్ఫూర్తిగా ఆచరించిన వారు కూడ రక్షించబడుదురు.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 9-10).**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం :-**

**ఉపవాస వ్రతం:-**

రోజా ఔన్నత్యాన్ని తెలియజేయుచూ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించిరి.

"మనిషి చేసే ప్రతి సత్కార్యానికి పది నుండి ఏడు వందల రెట్లు పుణ్యఫలం ప్రాప్తమవుతుంది. కాని రోజాను గూర్చి అల్లాహ్ తాలా ఇలా తెలియ జేయుచున్నాడు. రోజా అంశం ప్రత్యేకమైనది. అది కేవలం నా కోసమే పాటించబడుతుంది. నేనే అందుకు ప్రతిఫలమును. దాసుడు నా కోసం మాత్రమే తన కోరికలను, అన్నపానియాలను మానుకుంటున్నాడు. రోజా పాటించే వ్యక్తి రెండు సందర్భాలలో అత్యంతానందం పొందుతాడు. ఒకటి - ఇఫ్తార్ (ఉపవాస విరమణ) సమయములో, రెండవది - సర్వలోకాల సంరక్షకున్ని సందర్శించినప్పుడు. రోజా పాటించే వ్యక్తి నోటి నుండి వెలువడే వాసన అల్లాహ్‌కు కస్తూరి సువాసన కన్న ఎంతో ప్రీతికరమైనది. రోజా ఒక డాలు వంటింది. రోజా పాటించూ వ్యక్తి అశ్లీల వాతవరణానికి, అలజడికి, గందర గోళంనకు దూరముండాలి. ఎవరైనా దూషించినచో నేను ఉపవాస వ్రతమును పాటిస్తున్నాని సమాధానం ఇవ్వాలి." (బుఖారి, ముస్లిం)

హజ్రత్ అబూహురైరా (ర) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించిరి.

"ఏ వ్యక్తి అయితే పూర్తి విశ్వాస స్పృహతో , ఆత్మ పరిశీలనా భావంతో రమజాన్ రోజాలు పాటిస్తాడో అతను చేసిన పూర్వ పాపాలన్నీ మన్నించబడతాయి."

(బుఖారి, ముస్లిం)

ఆత్మపరిశీలనా భావంతో అనగా ఉపవాస &వ్రతాన్ని కేవలం దైవ ప్రసన్నత కోసం పరలోక &ప్రతిఫలాపేక్షతో మాత్రమే పాటించాలి. రోజా లక్ష్యానికి వ్యతిరేకమైన పనికి మాలిన విషయము లన్నింటిని విడనాడాలి.

**రోజా లక్ష్యం:**

మనిషిలో దైవభీతిని కల్గించడమే రోజా యొక్క లక్ష్యం. రోజా లక్ష్యాన్ని వివరిస్తూ పవిత్ర ఖుర్‌ఆన్ ఈ విధముగా తెల్పుచున్నది. "మీలో (దైవం పట్ల ) భయభక్తులు జనింపజేయుటకు ఉపవాసం మీకు విధిగా నిర్ణయించబడింది."

(బఖ్రాహ్:183)

దైవభీతి పరాయతణతను తఖ్వా అంటారు. అంటే అంతరంగములో దేవుని పట్ల నిజమైన భయభక్తులు, స్వచ్ఛమైన ప్రేమాభిమానాలు జనించి పెంపొందే సద్గుణ సంపత్తికి మారుపేరే ఈ తఖ్వా. దేవుని పట్ల అచంచల విశ్వాసంతో పాటు, ఆయన మానవ శ్రేయస్సును కోరే మహోపకారి. అమిత దయామయుడన్న పూర్తి స్పృహ కలిగి ఉన్నప్పుడే మనిషిలో నిజమైన ప్రేమాభావన పెల్లుభీకుతుంది. అలాగే దేవుడు దుష్టులను, దుర్మార్గులను కఠినముగా శిక్షించు ఉగ్రుడు అనే స్పృహ కలిగి ఉన్నప్పుడే అంతర్యంలో దైవం పట్ల నిజమైన భయభక్తులు జనిస్తాయి.

లా ఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదు ర్రసూలుల్లాహ్.

# నజామత్ మాల్ వక్ఫేజదీద్,

## వక్ఫేజదీద్ అంజుమన్ అహ్మదియ్య. ఖాదియాన్.

గౌరవనీయులైన..................................గారికి

అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబరకాతహు.

అల్లాహ్ తాలా జమాఅత్ సభ్యులందరికి సు:ఖ సంతోషాలు కల్గించుగాకా! ఆమీన్.

అసంఖ్యాకమైన శుభములకు, అనుగ్రహములకు నెలువైన ఈ పవిత్ర రమజాన్ మాసంలోకి మనమందరము మరొకసారి ప్రవేశించడంను మన అదృష్టముగా భావించవచ్చును. అల్ హందులిల్లాహ్. దైవ ప్రీతిని, దైవ సామిప్యంను పొందుటకు ఈ శుభప్రదమైన మాసము ఒక ఆధారం. అందువలనే ఈ పవిత్రమైన మాసంలో భక్తుడు తన ప్రియమైన భగవంతుడిని సంతోషపర్చుటకు, అతని సామిప్యంను పొందుటకు రకరకాల సత్కార్యములను, త్యాగాలను చేయుటకు అన్ని విధాలుగా ప్రయత్నించును. మరియు దైవాదేశములను ఆచరించుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండును.

హదీస్‌లలో ఈ విధముగా ఉల్లేఖించబడినది. "**ఈ శుభప్రదమైన మాసమునకై ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ శక్తి సామర్థ్యములన్నింటిని కూడగట్టుకునే వారు. వేగంగా వీచే గాలులు కూడ వారి (స) దానగుణంతో పోటి పడలేక పోయేవి.**" ఈ క్రమములోనే వారు (స) "**ఒకవేళ ఒహద్ పర్వతమునకు సమానమైన బంగారం నా వద్ద ఉన్నా కూడ మూడవరోజు సూర్యుడు ఉదయించక ముందే దానిని దైవ మార్గంలో ఖర్చుచేయుటలో, అవసరమునకు మించి ఒక్క దీనారును కూడ నా వద్ద నిలుపుకోకుండా ఉండుటలో, ధనమునంతయు దైవ మార్గములో మనస్ఫూర్తిగా ఖర్చుచేయుటలో, వెచ్చించుటలోనే నాకు ఆనందము కల్గును**" అని సెలవిచ్చిరి.

(బుఖారి)

ఈ విషయమును గూర్చియే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పిరి: వాస్తవానికి మనం అల్లాహ్ మార్గములో మరణంను స్వీకరించి మన ఉనికి నంతటిని అతనికి అర్పించడం కాకుండా మరే త్యాగం కూడ అతని ప్రీతిని పొందుటకు దోహదపడదు. ఇలాంటి త్యాగస్ఫూర్తిని గూర్చియే అల్లాహ్ తాలా మనకు బోధించెను. అతడు ఈ విధముగా తెలిపెను. "**లన్‌త నలలూ బిర్ర హత్తా తునిఫికు మిమ్మ తుహిబ్బూన్**' అనగా నీవు నీ అతి ప్రితికరమైన వస్తువును అల్లాహ్ తాలా మార్గములో ఖర్చు చేయనంత వరకు నీవు స్వచ్ఛమైన పుణ్యమును సాధించలేవు. (రూహాని ఖజాయిన్ సంపుటి 12, పుట 347)

**ఇన్షా అల్లాహ్ తాలా, గత సంవత్సరము వలే ఈ సంవత్సరము కూడ ఈ శుభప్రదమైన రమజాన్ మాసములో వక్ఫేజదీద్ చందాను పూర్తిగా చెల్లించిన సభ్యులు/ జమాఅత్ (గ్రామాలు)/ జిల్లాల పేర్లను దుఆల నిమిత్తమై సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి సన్నిధికి పంపించబడును. కావున వక్ఫే జదీద్ సైనికులకు చేయు విన్నపమేమనగా, ఈ శుభప్రదమైన రమజాన్ మాసంలో తమ వాగ్దానముల ప్రకారం పూర్తి చందాను చెల్లించి సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఆమోదిత దుఆలకు అర్హులగు భాగ్యమును పొందగలరు. అదే విధముగా జమాఅత్ పదవిదారులతో, ముబల్లిఘీన్, ముఅల్లిమీన్‌లతో చేయు విన్నపమేనగా, ఈ శుభప్రదమైన మాసంలో పూర్తి చందాను చెల్లించిన సభ్యుల పేర్లు, జమాఅత్‌ల పేర్లను మేము పంపుచున్న ఫారంలో పూరించి 25వ రమజాన్ వరకు మా కార్యాలయమునకు చేరునట్లుగా పంపగలరు.** సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి నమ్మకంను మించి వక్ఫే జదీద్ టార్గెట్‌ను పూర్తిచేయు భాగ్యమును అల్లాహ్‌తాలా మనందరికి కల్గించుగాకా!.(ఆమీన్).

మా కార్యాలయపు సంచాలకులు గౌ॥ **ముహమ్మద్ ఇక్బాల్ అహ్మద్ కొండూరి** గారు అతి త్వరలో మీ గ్రామమునకు/ జిల్లాకు విచ్చేయుచున్నారు. కావున మీరందరు వారికి అన్ని విధాలుగా సహకరించాలని మీమ్ము కోరుచున్నాము. కృతజ్ఞతలతో.........

ఇట్లు,
భవదీయుడు.
ముహమ్మద్ తాహిర్ అహ్మద్
వక్ఫేజదీద్ ఆర్థిక శాఖ నిర్వాహానాధికారులు,
ఖాదియాన్.

(ఈ ప్రకటనను రమజాన్ మాసపు 3 జుమాలలో చదివి వినిపించగలరని విన్నవించుకుంటున్నాము. అల్లాహ్ తాలా మీ అందరికి ఉత్తమ ప్రతిఫలము నొసంగుగాకా!.)

# జుమా ప్రసంగము

గత కొన్ని రోజుల క్రితం జమాఅత్ గొప్ప సత్పురుషులు. విద్యావంతులు చైనీయులైన ఉస్మాన్ గారు మృతి చెందిరి. اناللهوانااليهراجعون.

ఉస్మాన్ చీనీ పేరుతో సుపరిచితులు. వీరి పూర్తి పేరు ముహమ్మద్ ఉస్మాన్ చూచింగ్ షి. వీరు 13 ఏప్రిల్ 2018వ తేదీన మృతి చెందిరి. 13 డిసంబర్ 1925 తేదీన వీరు ఒక ముస్లిం కుటుంబములో, చైనాలోని ఆన్‌ఖూయి రాష్ట్రములో జన్మించిరి. ఉన్నత పాఠశాల బోధనల తరువాత 1946 సం॥లో నాన్ చింగ్ విశ్వవిద్యాలయములో ఒక సంవత్సర అడ్వాన్స్ కోర్స్ అభ్యసించిరి. అనంతరం నాన్‌చింగ్ జాతీయ విశ్వవిద్యాలయములోని రాజకీయ విభాగములో విద్యాభ్యాసం ప్రారంభించిరి.

వారి వెనుక వారి సతీమణి, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు వున్నారు. చెనీస్ భాష అనువాద విషయంలో చూసినచో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తఅలా గారి ఆదేశముతో వీరు 1986వ సంవత్సరములో పవిత్ర ఖుర్‌ఆన్ చైనీస్ భాషలో అనువదించడం ప్రారంభించిరి. ఆ సంవత్సరమే వీరిని జూన్ మాసంలో పాకిస్తాన్ నుండి ఇంగ్లాండ్‌కు పిలిపించడం జరిగింది. నాలుగు సంవత్సరముల కృషి తరువాత అనువాదం పూర్తి అయినది.

వారి కుమారుడు దావూద్ గారిట్లు వ్రాసిరి. చైనీయులలో ఇస్లాం ప్రచారము చేయాలని వారికెంతో అధిక ఉత్సాహముండెను. ఏ వేడుకలో హాజరైనా అక్కడ వారికి జమాఅత్ పరిచయం చేసేవారు. లిటరేచర్ పంచి పెట్టేవారు. వారు ఆనారోగ్యమునకు గురి అయినప్పుడు, నడువలేని స్థితికి చేరినప్పుడు వారు చక్రాల కుర్చిలో (వీల్ చైర్‌లో) వచ్చేవారు. అంతేగాకా ప్రజలలో పంచి పెట్టుటకు వీల్ చైర్ సంచులలో పెద్ద పెద్ద పుస్తకాలు పెట్టాలని పట్టుపట్టేవారు.

ఉస్మాన్‌గారు తల్లికి చాలా ఉత్తమముగా సేవ చేయడంను కూడ నేను చూశాను. కొన్ని సార్లు వారి తల్లి కోపగించుకున్నచో వీరు వెంటనే తల్లిని కౌగిలించుకొని శాంతపర్చేవారు. వారి అవసరాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపెవారు. సేవలో ఎంతగా నిమగ్నమయ్యేవారనగా చుట్టు ప్రక్కల ఎవరు ఉన్నారని కూడ పట్టించుకునేవారు కాదు. వారి తల్లిపట్ల వారు చూపించే ప్రేమ వర్ణణాతీతం.

సయ్యద్ హుస్సేన్ అహ్మదీ మురబ్బీ గారు ఈ విధముగా తెలియ జేసిరి. ప్రతి వారం మా వద్ద సమావేశాలు జరుగేవి. మా మురబ్బీల వద్ద మోటర్ సైకిల్స్ లేకుండెను. బస్సులలో ప్రయాణం చేసేవారు. రాత్రి చాలా సమయం వరకు సమావేశం జరుగేది, తిరుగు ప్రయాణంలో సభ్యుల మోటర్ సైకిల్లపై ప్రయాణం చేసెవారు. కాని ఉస్మాన్ చీని గారు ఏనాడు ఎదురు చూసేవారు కాదు. కాలినడకనే వెళ్ళేవారు. మార్గ మధ్యలో బస్సు వచ్చినప్పుడు బస్సులో, లేదా ఇతరుల వాహణాలపై గాని వెళ్ళేవారు.

అతావుల్ ముజీబ్ రాషిద్ గారిట్లు వ్రాసిరి. వారు సారంశమును వ్రాసారు, చాలా సంక్షిప్త సారంశము. వారి మృతివలన చాలా పెద్ద శూన్యం ఏర్పడింది. ఎంతో ఉన్నతమైన మహానుభావులు. ఉస్మాన్ గారి విశిష్టతలను గూర్చి ఆలోచించగా ఈ క్రింది విషయాలు గుర్తుకు వచ్చాయి. వారు చాలా దుఆలు చేయువారు, దుఆల ఆమోదము పొందు వ్యక్తి, నమాజులలో క్రమం తప్పనివారు, అనారోగ్యము, బలహీనతను లెక్క చేయకుండా మస్జిద్‌నకు వెళ్లేవారు, మహా పుణ్యాత్ములు, దైవభీతి, నిష్కపటము గలవారు, ప్రతి ఒక్కరి మేలు ఆశించేవారు, మంచి సలహాలిచ్చేవారు, అతి సాదా, నిరాడంబర వ్యక్తి, ఆతిథ్యమిచ్చేవారు, చాలా ఆసక్తితో ఆతిథ్యమిచ్చేవారు, దృఢ సంకల్పము గల వారు, బలహీనత ఏర్పడినను ధార్మిక సేవ చేయుటలో నిమగ్నమయ్యేవారు, ఖిలాఫత్ పట్ల దర్శన నిమిత్తము కాక నిజమైన విశ్వసనీయత కలిగివున్నవారు. ఎల్లప్పుడు చిరునవ్వుతో కలిసేవారు.

**సయ్యద్నా అమీరుల్ మూమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 27 ఏప్రిల్ 2018 ( 27 షఅదత్ 1397 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

గత కొన్ని రోజుల క్రితం జమాఅత్ గొప్ప సత్పురుషులు. విద్యావంతులు చైనీయులైన ఉస్మాన్ గారు మృతి చెందిరి. اناللهوانااليهراجعون. అల్లాహ్ తఆలా తన ప్రత్యేక శక్తితో సుదూర ప్రాంతమైన చైనా నుండి వారిని పాకిస్తాన్ రప్పించి, అహ్మదియ్యత్ స్వీకరించే అనుగ్రహము ప్రసాదించెను. అల్లాహ్ తఅలా వారితో ఏ విధముగా వ్యవహరించెను. అహ్మదియ్యత్‌ను స్వీకరించు విషయంలో, ధార్మిక విద్యను ఆపదించు సమయంలో, జీవితమును అంకితము చేయు సందర్భములో ఏ విధముగా వారికి మార్గదర్శనము చేసెను అనే విషయాలను వారే స్వయముగా తమ జ్ఞాపకార్థం వ్రాసి భద్రపర్చుకొనిరి. ఎంతో వివరముగా వారు ఆ విషయాలను పొందుపర్చుకొనిరి. ఆ విషయాలన్నింటిని వివరముగా తెలియజేయు సమయం లేదు. స్వయముగా వారు తనను గూర్చి ఇతరులకు తెల్పినవి. వారిని గూర్చి ఇతరులు వ్రాసిన విషయాలే చాలా వివవణాత్మకముగా గలవు. వాటిని కూడ ఉన్నవి ఉన్నట్లుగా, లేదా వ్రాసిన వారందరి విషయాలను ప్రస్తావించడం కూడ ఇక్కడ సాధ్యము కాదు. ఎన్నో విశ్వాసభరిత విషయాలు గలవు. వారి పరిస్థితులు, వారి జీవితము, వారి సేవలు, వారి జీవనశైలి గురించి ఒక పుస్తకము వ్రాయునన్ని విషయాలు గలవు. నా దృష్టిలో పాకిస్తాన్ ఖుద్దాముల్ అహ్మదియ్య ఉపశాఖ వారు ఈ కార్యమును ఎంతో చక్కగా పూర్తి చేయగలదు. కాని ప్రస్థుతం ఇప్పుడు నేను ఆ నిరాడంబర సత్పురుషుని. జమాఅత్ పుణ్యులు, జీవిత సమర్పితులు, జమాఅత్ ముబల్లిఘ్, విద్యావేత్త, వాస్తవానికి ఆచారణాత్మక విద్యావంతులు, దైవ మిత్రుల గురించి కొన్ని విషయములను ప్రస్తావింతును. వారు జీవిత సమర్పితులు, ముబల్లిఘీనుల కొరకు ప్రత్యేకంగా, ఇతర అహ్మదీయుల కూడ కొరకు సాధారణంగా ఆదర్శవంతులు. అనేకులు వారి జీవిన విధానమును గూర్చి వ్రాయడం జరిగింది. వాటిలో నుండి కొన్నింటిని నేను ప్రస్తావించెదను.

ఉస్మాన్ చీనీ పేరుతో సుపరిచితులు. వీరి పూర్తి పేరు ముహమ్మద్ ఉస్మాన్ చూచింగ్ షి. వీరు 13 ఏప్రిల్ 2018వ తేదీన మృతి చెందిరి. 13 డిసంబర్ 1925 తేదీన వీరు ఒక ముస్లిం కుటుంబములో, చైనాలోని ఆన్‌ఖూయి రాష్ట్రములో జన్మించిరి. ఉన్నత పాఠశాల బోధనల తరువాత 1946 సం॥లో నాన్ చింగ్ విశ్వవిద్యాలయములో ఒక సంవత్సర అడ్వాన్స్ కోర్స్ అభ్యసించిరి. అనంతరం నాన్‌చింగ్ జాతీయ విశ్వవిద్యాలయములోని రాజకీయ విభాగములో విద్యాభ్యాసం ప్రారంభించిరి. రాజకీయములో ఆసక్తి లేనందున న్యాయశాస్త్ర జ్ఞానము లేదా ధార్మికత నేర్చుకొనుటకు ఆలోచించిరి. మొదట తుర్కీ వెళ్లి చదవాలని ఆశించినా 1949॥ సం॥లో పాకిస్తాన్ వెళ్లిరి. స్వయముగా పరిశోధించి బైఅత్ చేసిరి. జామిఅ అహ్మదియ్యలో ప్రవేశము పొందిరి. ఏప్రిల్ 1957 సం॥లో జామిఅ అహ్మదియ్య నుండి షహాదతుల్ అజానిబ్ పరీక్షలో ఉత్తీర్ణులైరి. ముబల్లిఘీన్ల కొరకు ఇది తక్కువ విడిది గల కోర్సు. 16 ఆగస్టు 1959లో వారు జీవితము సమర్పించిరి. వారు జనవరి 1960లో సేవకులుగా

నియమితులైరి. ముబల్లిఘీన్ల కోర్సులో ఉత్తీర్ణులగుటకు రెండవసారి 1961లో జామిఅ అహ్మదియ్యలో చేరిరి. 1964 సం॥లో షాహిద్ డిగ్రి పొందిరి. పాకిస్తాన్‌లో వకాలతే తస్నీఫ్ తహరీకే జదీద్‌గా రబ్వాలో మరియు కరాచిలో సేవలందించిరి. రబ్వాలో జీవితి సమర్పితులుగా మరియు ముబల్లిఘ్‌గా సేవలందించు అనుగ్రహమును కూడ పొందిరి. 1966 సం॥లో సింగాపూర్, మలేషియా వెళ్లిరి. సుమారు మూడున్నర సంవత్సరములు సింగాపూర్‌లో, నాలుగు నెలలు మలేషియాలో సేవలందించు అనుగ్రహము పొందిరి. 1970 సం॥లో పాకిస్తాన్ తిరిగి వచ్చిరి. అనంతరం వివిధ చోట్ల జమాఅత్ మురబ్బిగా సేవలందించిరి. ఉమ్ర, ఖానాకాబా హజ్ చేయు అనుగ్రహము కూడ లభించెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబె రహిమహుల్లాహ్ ఇక్కడికి లండన్ వలస వచ్చిన తరువాత వివిధ కార్యాలయములు ఏర్పడినవి. పనులు పెరిగినవి. జమాఅత్ లిటరేచర్ అనువాదము చేయుటకు అధిక శ్రద్ధ కలిగెను. అప్పుడు చైనా డెస్క్ కూడ ఏర్పడినది. కనుక వారు ఇక్కడికి రప్పించబడిరి. చైనా భాషలో పుస్తకముల అనువాదము చేయు అనుగ్రహము పొందిరి. వాటిలో పవిత్ర ఖుర్‌ఆన్ అనువాదము ఎంతో ప్రస్తావించదగ్గది. జమాఅత్ విశ్వాసములు, బోధనల గురించి వారు పుస్తకములు కూడ వ్రాసిరి.

వారి వెనుక వారి సతీమణి, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు వున్నారు. చెనీస్ భాష అనువాద విషయంలో చూసినచో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తఅలా గారి ఆదేశముతో వీరు 1986వ సంవత్సరములో పవిత్ర ఖుర్‌ఆన్ చైనీస్ భాషలో అనువదించడం ప్రారంభించిరి. ఆ సంవత్సరమే వీరిని జూన్ మాసంలో పాకిస్తాన్ నుండి ఇంగ్లాండ్‌కు పిలిపించడం జరిగింది. నాలుగు సంవత్సరముల కృషి తరువాత అనువాదం పూర్తి అయినది. ఈ విషయమును గురించి స్వయముగా ఉస్మాన్ చీనీ గారిట్లు తెలిపిరి.పవిత్ర ఖుర్‌ఆన్ అనువాదం చేయటకు చాలా సమయం కోరుచుండెను. కాని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబే (ర) వందసంవత్సరాల ఉత్సాహ దినోత్సహము వరకు ప్రచురించాలని ఆదేశించిరి. అందువలన సమయంలోనే అనువాదంను పూర్తి చేయాలనే ఆందోళన నాలో చాలా కలిగెను. చీని భాష ప్రామాణికమును పెంచుతూ, అనువాదమును పున:పరిశీలించుటకు సహకరించుటకై అనుభవజ్ఞుల కోసం అన్వేషణ ప్రారంభించితిని. పాకిస్తాన్ మరియు ఇంగ్లాండ్‌లో ఉండి ఈ పని చేయాలన్నచో చాలా కష్టతరమగుచుండెను. ఉదా॥ ఒకవేళ చీని భాషలో భాషాప్రజ్ఞత ఉన్నచో వారికి ధార్మిక అవగాహన అందుకు అనుగుణముగా లేకుండెను. ఒకవేళ ధార్మిక అవగాహన ఉన్న వారిని ఎంచుకున్నచో వారికి భాష ప్రజ్ఞత లేకుండెను. ఇది చాలా కష్టముతో కూడిన పని. మొత్తానికి అనువాదం పూర్తి చేసిన తరువాత చీని మరియు షింగాపూర్‌లకు వెళ్ళి చీని భాష ప్రజ్ఞులనతో సలహాలు తీసుకోసాగితిని. అనువాద ప్రామాణికమును ఉన్నత స్థాయికి చేర్చితిమి. అల్లాహ్ తఅలా అనుగ్రహము వలన చీని భాషలో పవిత్ర ఖుర్‌ఆన్ ఉన్నత ప్రామాణికముతో అనువదించబడింది. మరల స్వయముగా వీరే ఎంతో విధేయతతో ఇలా వ్రాసిరి. ఈ కార్యము నాతో పూర్తి అయ్యేదికాదు. కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహము వలనే ఇది సాధ్యమైనది. గతంలో కూడ చీని భాషలో పవిత్ర ఖుర్‌ఆన్ అనువాదం అందుబాటులో ఉండెను. తరువాత కాలంలో కూడ పదికి పైగా అనువాదంలు చేయబడినవి. కాని జమాఅత్ అహ్మదియ్య యొక్క అనువాదం తనలో ఒక ప్రత్యేకతను, ఒక ప్రాముఖ్యతను కల్గి ఉన్నది. ఇతరుల అనువాదంలో ఇవి లేకుండెను. ఇది కేవలం జమాఅత్ విజ్ఞానం వలన ప్రాచుర్యం పొందినది. దీనిని ముద్రించిన తరువాత చైనాతో పాటు ఇతర దేశాముల నుండి అనేక మంది భాషా పండితుల అభిప్రాయములు ముట్టినవి. వాటిలో అనువాదమును ప్రశంసించుచు గొప్పగా కీర్తించిరి. జమాఅత్ అనువాదము చాలా ఖ్యాతి చెందినది. చాలా మంది కొనుగోలు చేయసాగిరి. కొందరు మాత్రం జమాఅత్ యొక్క సిద్ధాంతాలను కూడ ఇందులో కలగలిపారని, తమకు అనుకూలముగా అనువాదం చేశారని ఆరోపణలు కూడ చేయసాగిరి. కాని దాదాపు అందరు అనువాదము అద్భుతమైనదని నిర్ధారించిరి. చీన్ దేశపు ఒక ప్రొఫెసర్ లిన్ సాంగ్ గారు తమ పుస్తకము " ఈ శతాబ్దపు చీని భాషలో పవిత్ర ఖుర్‌ఆన్ అనువాదం" లో మనం చేసిన అనువాదంను గూర్చి కూడ ప్రస్తావించిరి. జమాఅత్ అహ్మదియ్య చీని భాషలో చేసిన పవిత్ర ఖుర్‌ఆన్ అనువాదంను గూర్చి ఆ పుస్తకములో 15 పుటలను వ్రాయడం జరిగింది. అంతేగాకుండా ప్రొఫేసర్ గారు మన ఖుర్‌ఆన్ యొక్క అనువాదంపు ప్రాముఖ్యత మరియు ప్రత్యేకతలను గూర్చి ఎంతగానో కొనియాడిరి. ఉదా॥ వారిట్లు తెల్పిరి. సాధారణముగా ఉలమాలు అనువాదం చేయునప్పుడు కొన్ని పదాలను అనువదించరు. అనువాదం స్థానంలో అరబి పదాలనే వ్రాస్తుంటారు. లేదా అనుబంధములో వాటిని వివరించడం జరుగుతుంది. అలా చివరి వరకు ఆ భాగం వారికి అర్థం కాకుండానే ఉండిపోయిందనే భావన కల్గుతుంది. కాని ఉస్మాన్ గారు చేసిన అనువాదంలో అట్టి సంక్లిష్ట సందర్భాలలో కూడ పదాలను అనువాదం చేయడం ప్రత్యేకత. వారు ఆధారం చేసుకొని అనువదించిన సూక్తికి అనుబంధమును వ్రాస్తు అందులో అట్టి ఆధారములను కూడ పొందుపర్చిరి. మరల ఆ ప్రొఫేసర్ గారు ఇలా వ్రాసిరి. అనువాదంను గూర్చి నేను నా అభిప్రాయమును వెల్లడించిన తరువాత అనేక సార్లు నేను ఉస్మాన్ గారిని కలువడం జరిగింది. నా అభిప్రాయమేమనగా, ఇది పరుల, విద్యావంతులైన ప్రొఫేసర్ గారి అభిప్రాయం. వీరు తమను తాము ఇస్లాంపై ఆధ్యికత గలవారిగా ప్రచారం చేసుకునేవారు. ఉస్మాన్ చీని గారు ఒక సాధారణ వ్యక్తిత్వం గలవారు. స్వచ్చత, విధేయత గలవారు, ధర్మ శాస్త్రాల ఆదేశాలను ఎంతో ఖచ్చితముగా ఆచరించేవారు. అలాంటి వారిని నేను ఒక రమజాన్ మాసంలో విందుకు ఆహ్వానించాను. ఉస్మాన్ గారు ఉపవాస వ్రతంను పాటించుచుండిరి. పవిత్ర ఖుర్‌ఆన్‌ను ధర్మశాస్త్రాలలో అత్యున్నతమైన ధర్మశాస్త్రముగా భావించుచుండిరి. మరల వారు ఇలా వ్రాసిరి. వారి అనువాదం, విశ్లేషణలు మా చైనా దేశపు సున్నివర్గీయుల అభిమతానికి అనుకూలంగా లేకున్నను, వీరు ఏకేశ్వరుడిని ఆరాధించేవారని, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను అభిమానించే వారని, దైవాదేశములను ఆచరించేవారని మనము వారిని స్వీకరించకుండా ఉండగలమా?"

(అల్ ఫజల్ దిన పత్రిక, తేది మార్చి 12, 2012 )

చీనీ గారు తమ ఆధ్వర్యములో సిద్ధము చేసిన చైనా లిటరేచర్ యొక్క ఆంగ్లేయ నామములు ఈ విధముగా గలవు. వారు స్వయముగా రచించినవి ఏడు పుస్తకములు గలవు. దాదాపు 35 పుస్తకముల అనువాదము వారు చేసిరి, తమ ఆధ్వర్యములో చేయించిరి.

కుటుంబ జీవితము గురించి వారి సతీమణి ఇట్లు వ్రాసిరి. నా కొరకు ఉస్మాన్ గారి వివాహ సంబంధము పాకిస్తాన్ నుండి వచ్చినప్పుడు వయసులో వ్యత్యాసమున్నందున నా తండ్రి గారు ఒప్పుకోలేదు. వారి సతీమణి కూడ చైనాకు చెందినవారే. అప్పుడు నా వయసు 20 సం॥లుండెను. ఉస్మాన్ గారు 50 సం॥ల వరకుండిరి. కొన్ని నెలల వరకు ఈ వివాహ సంబంధము గురించి తండ్రి గారు నాకు చెప్పలేదు. తుదకు నాకు చెప్పినప్పుడు నేనే తీర్మానము తీసుకోవలెనని ఉత్తరము నా ముందట పెట్టిరి. అప్పుడు నేను స్వప్నములో ఇట్లు చూచితిని. ఏదో విదేశములోని ఒక విశాల మైదానములో ఒట్టి చేతులతో నేను నిలిచివున్నాను. ఇప్పుడు నా పరిస్థితి ఏమగునని నేను అకస్మాత్తుగా ఆలోచిస్తాను. కొంత దూరములోనే తెల్ల దుస్తులు ధరించిన ఒక వ్యక్తిని నేను చూచితిని. నీ అవసరాలన్ని ఈ వ్యక్తి ద్వారా పూర్తి చేయబడునని నాకు వినిపించెను. ఈ ఉత్తరము చూచిన తరువాత నేను ఉస్మాన్ గారిని స్వప్నములో చూచితిని. వారు తెల్ల దుస్తులు ధరించి నా వద్ద నిలిచిరి. అనంతరం నాకు ఉస్మాన్ గారి చిత్రము చూపబడినప్పుడు నేను స్వప్నములో చూచిన వ్యక్తి వీరేనని నాకు తెలిసి నేను వివాహ సంబంధమును ఒప్పుకొంటిని. సంబంధము నిశ్చయమై నాలుగు సంవత్సరములు గడుస్తున్నను ఇంకా పాస్‌పోర్ట్ సిద్ధం కాలేదు. పైగా అక్కడి పిరిస్థితులు రోజు రోజుకు దిగజారుచుండెను. రాజకీయ సంకటం వలన, విప్లవాల వలన వారు తిరిగి వచ్చుట కూడ కష్టతరమయ్యేను. మరల వారిట్లు వ్రాసిరి: ఒకసారి ఉస్మాన్ గారు మౌవుజే తంగ్ మరణించిన తరువాత భార్యవచ్చునట్లు ఒక స్వప్నమును చూసిరి. మౌవుజే తంగ్ చైనా యొక్క చైర్మన్. ఆ చైర్మన్ గారు చాలా ఆరోగ్యముగా ఉండిరి. ఎలాంటి అనారోగ్యము వారికి లేకుండెను. చాలా సు:ఖాంతమైన జీవితమును అనుభవించుచుండెను. అందువలన ఇది చాలా కాలమునకు

సంబంధించినది. ఇది ఎప్పుడు పూర్తి అవుతుందో తెలియదని ఆలోచించుకోసాగిరి. అందుకని మౌవూజే తంగ్‌ను ఒక లేఖ వ్రాయాలని ఉస్మాన్ గారు నిర్ణయించుకొనిరి. మరల ఉస్మాన్ గారు ఇలా తెల్పిరి. నేను లేఖను పోస్ట్‌బాక్స్ వేయుటకు వెళ్ళుచుండగా మౌవూజే తంగ్ మరణ వార్త వినిపించినది. ఉస్మాన్ గారి శ్రీమతి మరల ఇలా వ్రాసిరి. మౌవూజే తంగ్ మరణం తరువాతనే నాకు పాస్‌పోర్ట్ లభించినది. నేను పాస్‌పోర్ట్ తీసుకొని మా తండ్రిగారి ఇంటికి చేరుకున్నాను. నేను చేరుకున్న రాత్రి భారి వర్షం కురిసింది. అంతకు ముందు వడగాలులతో ఎడారిని తలపించుచుండెను. ఎంతభారి వర్షం అనగా దాని దాటికి తట్టుకోలేక కోతలు ఏర్పడినవి. ఒక అహ్మదియేతర మహిళ ఇట్లనిరి. ఒకవేళ నీవు ముందుగా వచ్చినచో మాకు ఈ అనావృష్టిని ఎదుర్కొవలసిన పరిస్థితి ఉండేది కాదు. మొత్తానికి ఒక వారం తరువాత నేను చైనా నుండి బయలుదేరాను. కాని నా వద్ద ఎలాంటి సామాగ్రి లేకుండెను. ఉస్మాన్ గారి చిన్న సోదరుడు నాకు ఇచ్చిన రెండు జతల దుస్తువులే నా వద్ద ఉన్నవి. సోయాసీస్‌కు చెందిన కొన్ని డబ్బాలు గలవు. మొత్తానికి ఆగష్టు 12, 1978వ సం॥న నేను కరాచికి చేరుకున్నాను. అక్కడ చౌదరి అహ్మద్ ముఖ్తార్ గారు మా వివాహం జరిపించిరి. స్వయముగా వారే నా వైపు నుండి సంరక్షకుడిగా నిలిచిరి. మూడవ రోజు మేము చైనా యొక్క రాయబార కార్యలయమునకు వెళ్ళవలసి వచ్చెను. రైలు ద్వారా మేము వెళ్ళితిమి. అందులో మహిళలకు , పురుషులకు వేరు వేరు సీట్లు గలవు. అందరు రైలు దిగిన తరువాతయే మరల స్టేషన్‌లో తిరిగి కలుసుకుందామని నిర్ణయించుకుంటుమి. మరల ఉస్మాన్ గారి శ్రీమతి ఇలా వ్రాసిరి. నాకు క్రొత్త ప్రాంతము. పైగా నేను కూర్చున్న బోగిలో ప్రజలు, ప్రయాణికులు మాకన్న ముందే అందరు దిగిపోయారు. బహుశా ఇదయే చివరి స్టేషన్ అని భావించి నేను కూడ దిగిపోయాను. కాని కొంత సమయం తరువాత రైలు కదులుచుండగా ఇది చివరి స్టేషన్ కాదని భావించి ఎక్కుటకు ప్రయత్నించాను కాని రద్ది అధికముగా ఉండడం వలన ఎక్కలేకపోయాను. ఎంతో ఆవేదన చెందసాగితిని. మొత్తానికి నేను అక్కడ పచార్లు కొట్టుచుండగా ఒక పోలీస్ అధికారి నన్ను చూసి రైల్వే పోలీసలను నా వద్దకు పిలిచి, వారిని నాకు తోడుగా చైనా రాయబార కార్యలయము వరకు పంపిరి. నేను కోట్ మరియు ముసుగు దరించితిని. నేను ఒక చైనీయురాలినని అక్కడి రాయబార కార్యలయము వరకు నన్ను నమ్మడం లేదు. ఎందుకనగా ఒక మహిళ ఏ విధముగా కోట్ ధరిస్తుందని వారి అనుమానం. ఆ తరువాత వారు ఒక చైనా సంచికను తీసుకవచ్చి దీనిని చదవమని నాకు ఇచ్చిరి. ఆ తరువాత టాక్సిని ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తానికి ఇదొక పెద్ద కథ. ఎక్కడికి తీసుకవెళ్ళాలి అని టాక్సీ డ్రైవర్ మార్గమధ్యలో ప్రశ్నించెను. చివరికి అక్కడి చేర్చెను. ఒక యువమహిళ ఇలా ఒంటరిగా వెళ్ళడం ఇలా కలుసుకోవడంను ఎప్పుడు చూడలేదని టాక్సీ డ్రైవర్ కూడ ఆశ్చర్యమును వ్యక్తపర్చెను. మరల వారిట్లు తెల్పిరి. ఇది మా జీవిత ప్రారంభ ఘట్టము. మరల ఉస్మాన్ గారి గురించి వారి సతీమణి ఇంకా ఇట్లు వ్రాసిరి. మంచి భర్తతో పాటు నాకు ఆధ్యాత్మిక గురువుగా వుండిరి. నేను పాకిస్తాన్ వచ్చినప్పుడు మొట్ట మొదట వారు నాకు నమాజ్ సల్పడం నేర్పించిరి. మస్జిద్‌లో నమాజ్ చదివించిన తరువాత ఇంటికి వచ్చి నాకు సామూహిక నమాజ్ చదివించే వారు. గంటల కొద్ది నాకు నమాజ్ పదములను అరబిలో నేర్పించేవారు. నాకు వారు ఒక్కొక్క అక్షరము, ఒక్కొక్క గీత నేర్పించిరి. దీనిని అభ్యసించమని ఉపదేశించేవారు. మరచిపోయినచో దుఆల పుస్తకము దగ్గర పెట్టుకొమ్మని తెలుపేవారు. వారు ఆరు నెలలో బాలశిక్ష చదవడం నాకు నేర్పించిరి. అనంతరం ఖుర్‌ఆన్ చదవడం నేర్పించిరి. నాకు ఆసక్తి కలుగుటకు అనువాదము కూడ నేర్పించిరి. చాలా సహనశీలురు, అంశమును లోతుగా బోధించేవారు. సుదీర్ఘ ఉదాహరణలతో నచ్చచెప్పేవారు. కలిసి మెలిసి వుండేవారు. వారు తమ తల్లిని చైనా నుండి పాకిస్తాన్‌కు రప్పించి గొప్పగా సేవలందించిరి. కొన్నిసార్లు మాపై జీవితపు కష్టాలు కూడ వచ్చినవి. కొన్ని సందర్భాలలో మేము కేవలం ఒకే ఒక పాలసీసా కొనుకునే వారము. అది కూడ వారి తల్లికి ఇచ్చేవారు. వారు ఎక్కడికి ప్రయాణం చేసిన తమ తల్లిని తోడుగా తీసుకవెళ్ళేవారు. ఉస్మాన్ గారు తమ తల్లికి చాలా సేవ చేసిరి. వారు జీవితాంతం తమ పనులలో నిమగ్నమైవుండిరి. వారి ఆరోగ్యము మంచిగున్నప్పుడు రాత్రి పొద్దు పోయేంత వరకు కార్యాలయములో పని చేశారు. కొన్ని సార్లు ఉదయం వరకు పని చేసేవారు. పిల్లల శిక్షణకే ఇంట్లో వారు ప్రాధాన్యతనిచ్చేవారు. చిన్న చిన్న ప్రాపంచిక విషయములలో వారు ఆసక్తి కనబర్చేవారు కాదు. తమ ఆహారము, దుస్తుల గురించి చాలా సాదాగా వుండేవారు.

వారి పెద్ద కుమార్తె డా॥ ఖుర్రతుల్ ఐన్ ఇట్లు వ్రాసిరి. నా తండ్రి గారి కొన్ని విశిష్టతలను పదములలో వ్రాయడం నాకు సాధ్యము కాదు. వారు అత్యంత దయనీయులు, కరుణామయులు, అతి శ్రమ జీవి, సదా మంచినే ఆశించే, నిరాడంబర వ్యక్తులు. ప్రతి విషయములో అన్నదమ్ములు, అక్కాచెల్లలము, అల్లుళ్లను పాల్గొనాలని ఉత్సాహ పరిచేవారు. మా పాఠశాల విద్యలో ఆసక్తి ప్రదిర్శంచేవారు. ఉపాధ్యాయులు ఏమన్నారని వారి అభిప్రాయములు తెలుసుకునే వారు. ప్రత్యేకంగా చైనీయులకు ప్రచారము చేయడమే మీ జీవిత ఉద్దేశ్యము. ఆధ్యాత్మిక, సత్ప్రవర్తనలలో అభివృద్ధి చెందాలని మాకు ఎల్లప్పుడు ఉపదేశము చేసేవారు. మిమ్ములను, మీ నడవడికను చూచి దేవుడున్నాడని ప్రజలకు భావన కలుగవలెనని, దేవున్ని విశ్వసించే పిల్లలు దేవున్ని విశ్వసించని వారి కంటే చాలా ఉత్తముగా వుంటారని సూచించేవారు. మీరు ప్రారంభించిన ప్రతి పనిని క్రమం తప్పకుండా చేయాలని చెప్పేవారు. బాల్యములో ఎన్నడు కోపగించేకోలేదు. ప్రతి సారి నిర్మలంగా చెప్పేవారు. క్రమం తప్పకుండా నమాజ్ చేయాలని మాత్రమే గట్టిగా హెచ్చరించేవారు. మమ్ము మస్జిద్‌కు అలవాటు చేయుటకు ఐదు పూటల నమాజ్‌లకోసం మమ్ము వెంటపెట్టుకొని మస్జిద్‌కు తీసుకవెళ్ళేవారు. సెలవులలో చదువుటకు మాకు ఏదో ఒక పుస్తకమిచ్చి, అనంతరం ప్రశ్నలడిగేవారు. చదువుటకు కష్తి నూహ్ పాత ముద్రణ ఇచ్చి ఇందులో ఉన్న ఉర్దూ ఇతర ఉర్దూ పుస్తకాల కన్న కఠినముగా లేదని ప్రోత్సహించేవారు. కష్తి నూహ్ ఈ ముద్రణనే నేను మొదటి సారి జామిఅ అహ్మదియ్యలో చదివితినని చెప్పిరి. ముసుగు విషయంలో కూడ వారు ఎంతో కలత చెందేవారు. యునిర్శిటికి వెళ్ళినకూడ ముసుగు ధరించాలి, ఒకవేళ ముసుగు తీయవలసి వచ్చినచో మేకప్ వేసుకోకూడదని కూడ తెల్పేవారు. కేవలం చదువు సమయంలోనే అత్యవసర పరిస్థితులలో ముసుగు తీయాలి. ఈ విషయంలో వారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్(రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలాతో అనుమతి కూడ పొందిరి. అందుకు హుజూర్ (ర) యూనివర్సిటికి తప్పకుండా ముసుగు ధరించి వెళ్ళాలి, ఒకవేళ ఏదేని అత్యవసర పరిస్థితి ఏదురై ముసుగు తీయవలసి వచ్చినచో మేకప్ తీసివేయాలి, ఆ తరువాత వెంటనే మరల ముసుగు ధరించాలనే నిబంధనతో అనుమతి నిచ్చిరి.

అదే విధముగా వారి చిన్న కుమార్తె మునజ్జ ఇలా తెల్పిరి. మీరు చంద్రున్ని పొందుటకు ప్రయత్నించవలెను, చంద్రుడు లభించనిచో నక్షత్రములు ఎలా లభించునని హితబోధ చేసేవారు. అనగా ఉత్తమ లక్ష్యములను విధించుకొనుము, ఐదు పూటల నమాజ్ సామూహికంగా

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

చేయాలని, తహజ్జుద్ నమాజ్ గురించి కూడ ఆసక్తి కలిగించేవారు. నీళ్ల చుక్కలు చల్లి ఫజర్ నమాజ్ కొరకు నిద్ర లేపేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, ఖలీఫాల పుస్తకములు చదవాలని సూచించేవారు. గంటల కొద్ది కూర్చొని మా ప్రశ్నలకు ఎంతో సహనంతో సమాధానిమిచ్చేవారు. చిన్న విషయానికే విసిగు చెందేవారు కాదు. తల్లిదండ్రులకు కూడ ఇదొక ఉదాహారణ. అల్లాహ్ తఆలా మీకు ప్రసాదించిన శక్తులను వినియోగించాలని, వాటిని వృథా చేయకుమని సదా చెప్పేవారు. ఏ పని చేసినా అల్లాహ్ తఆలా ఆరాధనగా భావించి చేయవలెను. ఆధ్యాత్మిక అభివృద్ధి గురించి సామెతలిచ్చుచు ఇది మెట్లను పోలివున్నదని ఎప్పుడైనా ఆగిపోవచ్చును. కాని వెంటనే మరింత పైకి వెళు నని అనేవారు.

మరల వారిట్లు వ్రాసిరి: వారు మాకు నిరాడంబరత నేర్పించిరి. ఇతరులకు తమపై ప్రాధాన్యతినచ్చుట నేర్పిరి. వారు ఇస్లామాబాద్ సదర్‌గా ఉన్న సమయంలో అందరి ఇళ్ళలో సెంట్రల్ హీటింగ్ ఏర్పాటు చేయుచుండిరి. ఆ సమయంలో వారు మా ఇంట్లో అందరికన్న చివరిగా ఏర్పాటు చేయాలని సూచించిరి. వారి కుమారుడు డా॥ దావూద్ గారిట్లనిరి. మా తండ్రి ఇట్లు తెలిపిరి. జామిఅలో చదువుచుండగా వారి పెద్ద సోదరలు, తండ్రి మృతి చెందినట్లు టెలిగ్రామ్ వచ్చెను. అప్పుడు వారు జామిఅ పరీక్షలలో నిమగ్నమై వుండిరి. జామిఅ పరీక్షల వలె ఈ బాధాకర వార్త కూడ ఒక పరిక్షయే అని వారు ఆలోచించిరి. కనుక వారు పరీక్షలు నిర్ణీత సమయములో వ్రాసి, సమయము వృథా చేయలేదు.

వారి కుమారుడు దావూద్ గారిట్లు వ్రాసిరి. చైనీయులలో ఇస్లాం ప్రచారము చేయాలని వారికెంతో అధిక ఉత్సాహముండెను. ఏ వేడుకలో హాజరైనా అక్కడ వారికి జమాఅత్ పరిచయం చేసేవారు. లిటరేచర్ పంచి పెట్టేవారు. వారు ఆనారోగ్యమునకు గురి అయినప్పుడు, నడువలేని స్థితికి చేరినప్పుడు వారు చక్రాల కుర్చీలో (వీల్ చైర్‌లో) వచ్చేవారు. అంతేగాకా ప్రజలలో పంచి పెట్టుటకు వీల్ చైర్ సంచులలో పెద్ద పెద్ద పుస్తకాలు పెట్టాలని పట్టుపట్టేవారు.

వారింకా ఇట్లనిరి. నా బాల్యములో నేను వారి కార్యాలయములోకి వెళ్లగా కలము లేదా పెన్సిల్ తీసుకొనుటకు ప్రయత్నించినప్పుడు తమ కార్యాలయములో పెట్టిన కలమును నన్ను వాడనిచ్చేవారు కాదు. ఇతనికి కలము అవసరమున్నది ఇతనికి కలము కొనివ్వాలని నా తల్లితో అనేవారు. ఎప్పుడైనా నాకు జిరాక్స్ అవసరమున్నచో ఇంటి నుండి కాగితములు తీసుకొచ్చుకొని ఇక్కడి మషీన్ నుండి జిరాక్స్ తీసుకొమ్మని అనేవారు. అల్లాహ్ తఆలా లక్షణముల పేర్లను గుర్తు చేయాలని ఆదేశించేవారు. చైనా భాషలో వారొక పద్యము వ్రాసిరి. అందులో అల్లాహ్ తఆలా యొక్క వంద లక్షణముల పేర్లును పొగడ్తూ వ్రాసిరి. ఈ పద్యమును రోజు రాత్రికి చదివేవారు. ఆడుకుంటున్నప్పుడు మా అక్కాచెల్లెలు, అన్నదమ్ములలో అత్యధికంగా అల్లాహ్ తఆలా లక్షణముల పేర్లను గుర్తు చేయుట గురించి పోటీ పెట్టించేవారు, అనంతరం బహుమానము కూడ అందించేవారు.

రెండు మూడు నెలల క్రితం వీరు తమ అల్లుల్లతో, కుటుంబసభ్యులతో నన్ను కలుసుటకు వచ్చిరి. వారి అల్లుడు ఇట్లు తెల్పిరి. ఆసమయంలో నేను మాట్లాడలేను అని వారు మూడు విషయాలను వ్రాయించిరి. వారు నన్ను అడిగిన విషయాలలో ఒకటి నేను బలహీనముగా ఉన్నాను. నిలబడే స్థితిలో లేను కావున నేను వీల్ చైర్‌లో కూర్చుంటున్నాను. అందుకు క్షమాపణలు కోరుచున్నాను. ఖిలాఫత్ పట్ల చాలా గౌరవం గలవారు. చివరి శ్వాస వరకు ప్రచారం చేయాలని దుఆ చేయగలరు, అందుకు అనుమతి కూడ ఇవ్వగలరు. మూడవ విషయం నేను కార్యాలయము వెళ్ళలేకపోవుచున్నాను. కావున ఇంట్లో ఉండే పనులు చక్కబెట్టాలని భావిస్తున్నాను కావున అందుకు అనుమతి కూడ ఇవ్వగలరు. వీరికి పని చేయాలని చాలా పట్టుదల ఉంటుంది. అంతేగాని ఇంట్లో కూర్చున్నచో విశ్రాంతి తీసుకోవాలని కాదు. ఇంట్లో కూడ పని చేయుటకు అనుమతి కోరిరి. వీరు హజ్ యాత్రకు వెళ్ళడం జరిగింది. వీరి వెంట వీరి అల్లుడు కూడ తోడుగా ఉన్నారు. వారిట్లు తెల్పిరి: ఉస్మాన్ గారు వారి హృదయం నుండి వెలువడిన దుఆలను చైనా భాషలో పద్యరూపంలో వేడుకొనిరి. తద్వారా తరువాత కాలంలో కూడ ఆ పద్యం ద్వారా ప్రయోజనం పొందవచ్చును అనునది వీరి ఆలోచన. హజ్ సమయంలో మాతో ఉన్న బృంధసభ్యులు ఏమి వ్రాస్తున్నారని ప్రశ్నించగా సంక్షిప్తముగా అల్లాహ్ తాలా వారికి స్వచ్ఛమైన ఇస్లాంను అనుసరించు భాగ్యము కల్గించాలని నేను మా చైనా ప్రజల కోసం దుఆ చేయుచున్నానని సమాధానం ఇచ్చిరి. ఆ ప్రశ్నించేవారికి ఒకరి తోడు లేకుండా ఉండలేని ఈ వృద్ధుడికి నేడు కూడ తమ జాతి ప్రజల మార్గదర్శకం కొరకు ఎంత తపన ఉన్నదో చూడండి అని ఆశ్చర్యపోసాగిరి.

మరల చీని గారు తమ జీవిత ఘట్టములోని ఒక సంఘటనను వారు ఒకచోట ఇలా వ్రాసిరి. చైనాలో బుద్ధిజం, కన్ఫ్యూసిజం మరియు తావిజం యొక్క బోధనలు పరస్పరం కలిసిపోయాయి. చైనాలోని అనేకులు ఒకే సమయంలో ఈ మూడింటిని అనుసరిస్తుంటారు. కాని నేడు ఆ మూడు బోధనలను కలసి అక్కడి ప్రజలు ఒక నూతన ధర్మమును ఏర్పాటు చేసుకున్నారు. ఆ ధర్మములో మానవుని సులక్షణాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం జరుగుతుంది. చీని గారు ఇలా వ్రాసిరి. నా ఇంటర్వ్యూ మూడు చైనాపత్రికలలో ప్రచురించగానే మలేషియాలో ఏర్పడినటువంటి నూతన ధర్మము దేఇజం యొక్క దాస్తొ సోసైటి వారు " సులక్షణాలను గూర్చి ఇస్లాం బోధనలు "అనే శీర్షికపై ఒక వ్యాసం వ్రాయమని కోరిరి. ఫలితముగా వారు ఇస్లాం బోధనలను ఇతర ధర్మపు బోధనలతో కలపి ఒక సంచికరూపంలో ప్రచురించాలని భావించారు. కావున నేను ఆ శీర్షికపై ఒక వ్యాసం వ్రాసాను. ఫలితముగా వారు ప్రత్యుత్తరము వ్రాస్తూ మీరు మాకు ఇస్లాంను గూర్చి అరుదైన వ్యాసంను పంపినారు, మేము మీకు ఋణపడి ఉంటామని తెల్పిరి. మీరు ఎంతో విజ్ఞానభరితముగా ఇస్లాం యొక్క సత్యతను వ్యక్తపర్చినారు. మీరు చర్చా ఎంతో సున్నితమైనదిగా, సంతృప్తి కరముగా ఉన్నది. దీని ద్వారా మీరు చాలా మంచిగా ధార్మిక బోధనలను అధ్యాయణం చేశారని తెలుస్తున్నది. చైనీయులకు ఇప్పటి వరకు ఇస్లాంను గూర్చిన వాస్తవికత తెలియదు. అందుకు కారణం చైనీస్ భాషలో ఇప్పటి వరకు ఇస్లాం ప్రచారం జరుగలేదు. మీరు సింగాపూర్‌లో ఇస్లాంను గూర్చి ప్రచారం చేయుటకు వచ్చారు. ( ఆ సమయంలో వారు సింగాపూర్‌లో ఉన్నారు) వాస్తవానికి చైనీస్‌లలో కూడ ఇస్లాం వ్యాపించడం తప్పనిసరి. అంతేగాకుండా చైనీస్‌లు కూడ ఇస్లాం శుభముల నుండి ప్రయోజనం పొందాలి.

వీరి సహవిద్యార్థి ఆఘా సైఫుల్లాహ్ ఖాన్ గారిట్లు వ్రాసిరి. వీరు జామిఆలో కలసి చదువుకున్నారు. ఉస్మాన్ చీని గారు నా సహవిద్యార్థి. ఉ

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉ పదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**“అల్లాహ్ ప్రమాణము”**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

స్మాన్ చీనీ గారు నవయవ్వనములో సత్యవంతులు, సత్కర్మలు ఆచరించేవారు. ఎంతో భక్తి శ్రద్ధలతో నమాజులు చదివేవారు. చాలా గద్గద స్వరముతో దుఆలు చేసేవారు. నఫిలి ఉపవాసములు ఆచరించేవారు, నవాఫిల్ నమాజులు చదివే అలవాటుండెను. దైవ స్మరణ, దైవ ప్రశంసలో చాలా ఆసక్తి కలిగివుండిరి. అహ్మదియ్యత్ వంటి వరము లభించినందుకు కృతజ్ఞతలు తెలిపేవారు. సదా ప్రేమ, వినమ్రత, విశ్వసనీయత భావములను ప్రదర్శించేవారు. మరో సత్యమైన సాక్ష్యమేమనగా, వారు విద్యార్థి దశలో ఉన్న రోజులలోనే కొన్ని సార్లు చాలా బాధను, కలతను కల్గి రోధించేవారు. వారి తల్లి దండ్రులను కలసుకొను విషయంలో, వారి మంచి చెడుల విషయంలో, అక్కడి ప్రభుత్వ వ్యవస్థ వలన చాలా సార్లు దు:ఖించేవారు. ఎంతో దీనతతో, గద్గదతతో, తన సృష్టికర్త ఆస్థానములో మోకరిల్లుచూ తన లక్ష్యమును గూర్చి దుఆ చేసేవారు. ఈ దృశ్యాలు ఇంతటి వృద్యాప్యంలోను కనిపించడం నిజముగా నాలో ఈర్ష్యను కల్గిస్తుంది. మరల అఘూసైపుల్లాహ్ గారు ఇలా వ్రాసిరి. వాస్తవమేమనగా ఈ దైవదాసుడు ఆ కష్టకాలములో అల్లాహ్ తఆలను వేడుకున్నవన్ని వీరి స్వచ్ఛత వలన అన్నంటిని ఆమోదించి అనుగ్రహించెను. అహ్మదియ్యత్ శుభముల వలన అన్నింటిని సమకూర్చేను. అంతేగాకా అసంఖ్యాక అనుగ్రహాలను కూడ కురిపించెను. అంతేగాకా దేవుని ప్రాణులు కూడ వారి ఆమోదభరితమైన దుఆల నుండి ప్రయెజనంను పొందినారు. విద్యార్థిదశలో నేను కూడ హజ్రత్ మౌనాలా గులాం రసూల్ రాజికీ, హజ్రత్ మౌల్వీ అబ్దుల్లతీఫ్ బహావుల్‌పూరి, సాహిబ్జాదహ్ సయ్యద్ అబుల్‌హసన్, ఇంకా అనేక పుణ్యుల వద్ద కూర్చునే, దుఆ కొరకు మనవి చేయు, వారి దుఆ ఆమోద ప్రభావములను తిలకించే భాగ్యము నాకు కలిగినది. మరల వారిట్లు తెల్పిరి: ప్రార్థనలో దుఃఖము, దుఆ ఆమోద ప్రభావము పరంగా గతించిన ఆయా సత్కార్యుల ప్రభావము గౌ॥ ఉస్మాన్ చీనీ గారిలో వుండెనని నేను పూర్తి జాగ్రత్తతో సాక్ష్యమివ్వగలను. నేను స్వయముగా వ్యక్తిగత విషయములలో వారి దుఆ ఆమోదమును తిలకించినాను. అంతేగాకా వారు ఎల్లప్పుడు నన్ను మరియు నాతో పాటు ఉండేవారిని దుఆలు చేయమని అధికముగా ప్రోత్సహించేవారు. వారు ఎంతో మేధావి, విశ్వాసుని వివేకము కలిగివుండిరి. జమాఅత్ వ్యవస్థపరమైన విషయములలో అభిప్రాయము తెలిపే ముందు చాలా జాగ్రత్తగా వుండేవారు. స్వయముగా వారు జమాఅత్ వ్యవస్థను నియమ నిబంధనలతో పాటించేవారు. తమ మిత్రులను, తమను కలుసేవారిని కూడ పాటించమని సూచించేవారు. ఖిలాఫత్ పట్ల పూర్తి ఆధ్యాత్మిక అభిమానంను కల్గి ఉండేవారు. ఖిలాఫత్ అనుగ్రహాలపై ఎల్లప్పుడు కృతజ్ఞతలు తెల్పేవారు. ఎప్పుడైనా ఎవరైనా దుఆ చేయమని కోరినప్పుడు వర్తమాన ఖలీఫాకు దుఆ కొరకు లేఖ వ్రాసావా? అని అడిగేవారు.

ఇక్కడి ఇస్లామాబాద్ సదర్ డా॥ రిజ్వాన్ గారిట్లు తెల్పిరి. నమాజ్‌ను వారు ఎంతగా ఇష్టపడేవారనగా, వారి ఇంటి నుండి మస్జిద్‌కు కేవలం కొన్ని నిమిషాల దూరం మాత్రమే, కాని వారి చివరి సమయంలో చాలా సమయం పట్టేది. మార్గమధ్యలో ఎన్నోసార్లు నిలబడి శ్వాస తీసుకోవలసి వచ్చేది. అయినా కూడ వారిని నేను ఏనాడు నమాజ్‌లను కలిపి చదువుచుండగా చూడలేదు. ఒకసారి మఘ్రిబ్ మరియు ఇషా నమాజ్‌ల మధ్య విరామ సమయం చాలా తక్కువ ఉండెను. అందుకు నేను మీరు ఇంటికి వెళ్ళే బదులు ఇక్కడే వేచి ఉండండి లేదా నమాజ్‌లను కలిపి చదువుకోగలరని వారికి సలహా ఇచ్చితిని. అందుకు వారు నడవడం వలన వ్యాయామం అవుతుంది, ఇంటి నుండి మస్జిద్‌కు రావడం వలన పుణ్యం లభిస్తుంది అందుకే నేను వెళతాను, తిరిగి వస్తాను అని సమాధానం ఇచ్చిరి.

రషీద్ బషీరొద్దిన్ గారు అబూదబిలో ఉంటున్నారు. వారిట్లు తెల్పిరి: వారి దుఆలతో అహ్మదియేతరులు మరియు అహ్మదీయులు అందరు ప్రయోజనం పొందేవారు. వీరు కరాచిలోని డ్రిగ్ రోడ్‌లో ముబల్లిఘ్‌గా సేవలందిస్తున్న సమయంలో అహ్మదియేతర స్త్రీ, పురుషులు తమ వ్యక్తిగత మరియు ఇతర విషయాలలో ఉస్మాన్ గారితో సలహాలు తీసుకునేవారు. పైగా వారి సలహాలను పాటించడం వలన మరియు ఉస్మాన్ మౌల్వీగారి దుఆ వలన పెద్ద పెద్ద సమస్యలు పరిష్కరించబడినాయని తరువాత కాలంలో వారు సాక్ష్యాలు ఇచ్చేవారు. ఒక విధముగా తెల్పదలచినచో డిగ్రిరోడ్ కరాచిలో మౌల్వీగా సేవలందించిన రోజులలో మతసామరస్యతతో ప్రతి ఒక్కరికి ప్రయోజనం చేకూర్చుతూ, అందరికి ప్రేమాభిమానాలు పంచిపెట్టిరి. వారు ఇంగ్లాండ్ వెళ్ళిన తరువాత కూడ చాలా కాలం వరకు అహ్మదియేతరులు వారిని గుర్తు చేసుకుంటూ, వారిని పొగడ్తూ ఉండేవారు.

మరల వారు ఇలా వ్రాసిరి. ఉస్మాన్‌గారు తల్లికి చాలా ఉత్తమముగా సేవ చేయడంను కూడ నేను చూశాను. కొన్ని సార్లు వారి తల్లి కోపగించుకున్నచో వీరు వెంటనే తల్లిని కౌగిలించుకొని శాంతపర్చేవారు. వారి అవసరాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపెవారు. సేవలో ఎంతగా నిమగ్నమయ్యేవారనగా చుట్టు ప్రక్కల ఎవరు ఉన్నారని కూడ పట్టించుకునేవారు కాదు. వారి తల్లిపట్ల వారు చూపించే ప్రేమ వర్ణణాతీతం.

ఖర్గజిస్తాన్‌కు చెందిన తోకోమూక్ జమాఅత్ నుండి ముజానూఫ్ ముహమ్మద్ గారిట్లు వ్రాసిరి. ఉస్మాన్ గారితో నేను 1994వ సంవత్సరములో ఒక ప్రయాణంలో విమానంలో మొదటిసారి పరిచయం ఏర్పడింది. ప్రారంభములో వారు ముసల్మానులని లేదా జమాఅత్ అహ్మదియ్య విద్యావంతులని నేను గుర్తించలేకపోయాను. కాని వారు విమానం ఎగురుతుండగా బిస్మిల్లాహ్ అని చదువగా వారు ముసల్మానుడని గుర్తించాను. కొంత సమయం తరువాత నేను వారికి సలాం చెప్పాను. పరస్పరం పరిచయం ఏర్పడింది. అనేక విషయాలపై మేము చర్చలు ప్రారంభించాము. కొంత సమయం తరువాత మీకు అహ్మదియ్య ముస్లిం జమాఅత్ గూర్చి ఏమైన తెలుసా? అని నన్ను ప్రశ్నించిరి. అందుకునేను నాకు తెలియదని సమాధానం ఇచ్చాను. ఆ తరువాత చైనీస్‌భాషలో మీరు ఖుర్‌ఆన్‌ను పఠిస్తారా? అని మరల నన్ను ప్రశ్నించిరి. అందుకు నేను అవును పఠిస్తాను అని సమాధానం ఇచ్చాను. ఆ తరువాత మరల వారు చైనీస్ భాషలో ఉన్న అనువాదంలో ఎన్నింటిని గూర్చి మీకు తెలుసు?నని ప్రశ్నించిరి. అందుకు నేను ఇప్పటి వరకు ఉన్న అనువాదంలన్నింటిని నేను చదివాను, చదువుచున్నాను అని సమాధానం ఇచ్చాను. చైనీస్ భాషలో పవిత్ర ఖుర్‌ఆన్‌ను అనువాదం చేసినవారి గురించి మీకు ఏమైన పరిచయం ఉన్నదా? అని మరల ఉస్మాన్‌గారు ప్రశ్నించిరి. అందుకు నేను అందరితో పరిచయం ఉన్నదని సమాధానం ఇచ్చాను. అందుకు ఉస్మాన్ గారు అనువాదం చేసినవారిలో ఒక అనువాదకుని పేరు ఉస్మాన్ చూ గారు కూడ ఉన్నారు. మీకు వారితో పరిచయం ఉన్నదా? అని ప్రశ్నించిరి. అందుకు నేను వారి గురించి తెలుసును, కాని వారితో ఇంకా పరిచయం కాలేదు, వారి అనువాదంను కూడ ఇంకా చదవడం ప్రారంభించలేదని సమాధానం ఇచ్చాను. అందుకు మరల వారు ఉస్మాన్ చూ గారి గురించి







మీకు ఏ విధముగా తెలుసును అని ప్రశ్నించిరి. వారు పండితులని, పవిత్ర ఖుర్ఆన్‌ను చైనీస్ భాషలో అనువదించారనే విషయం నాకు తెలుసు. కాని నేను వారిని ఇంతవరకు చూడలేదు. అందుకు వారు నేనే ఉస్మాన్ చూ ను అని పరిచయం చేసుకొనిరి. ఉస్మాన్ చూ గారితో కలుస్తున్నాని నిజముగా నాకు నమ్మకం కుదరలేదు. ఆ తరువాత వారు తనతో సంప్రదింపులు జరుపుటకు మరియు వారు తాత్కాలికముగా బస చేయు స్థావరంను గూర్చిన చిరునామను నాకు అందించిరి. నా నెంబర్ కూడ నేను వారికి ఇచ్చినాను. ఒకటి రెండు రోజుల తరువాత నేను మీ ఇంటికి వచ్చి మిమ్ము కలవాలని అనుకుంటున్నానని ఉస్మాన్ చూ గారే స్వయముగా ఫోన్ చేసినారు. ఇంతపెద్ద విద్వాంసులు నన్ను కలుసుకొనుటకు మా ఇంటికి వస్తారని నేను ఎన్నడు ఊహించలేదు. నేను వారిని మా ఇంటికి సాదరముగా ఆహ్వానించాను. వారితో పాటు ఇద్దరు పాకిస్తాన్ మిత్రులు కూడ వచ్చారు. మేము పది నిమిషాల వరకు సంభాషణలు కొనసాగించాము. ఆ తరువాత ఉస్మాన్ చూ గారు మాకు ఒక రెస్టారెంట్‌లో విందుకు ఆహ్వానం ఇచ్చారు. అందుకు నేను మీరు అథితులు, నేను మీకు విందు ఇవ్వాలి కాని మీరే నాకు విందు ఇస్తున్నారని ప్రశ్నించితిని. అందుకు వారు మీరు విద్యార్థులు, నేను వయస్సులో పెద్దవాడిని, తండ్రి స్థానమును కల్గినవాడినని అందుకే నేను మీకు సహాయం చేయాలి అని సమాధానం ఇచ్చిరి. ఆ తరువాత మేము రెస్టారెంట్‌కు వెళ్ళాము. భోజనం చేశాము. అనేక విషయాలపై చర్చించుకున్నాము. ఉస్మాన్ చూ గారు మసీహ్ మరణంను గూర్చి, ఖత్మేనభువ్వత్‌ను గూర్చి, యాజూజ్ మరియు మాజూజ్, జిన్నాతులు, ఇమాం మహ్ది వంటి అనేక అంశాలను గూర్చి ఖుర్ఆన్ మరియు అహదీస్‌ల రూపంలో కొన్ని ప్రశ్నలు అడిగిరి. అందుకు సాధారణ ముసల్మానులు ఇచ్చే సమాధానాలనే నేను కూడ వారికి ఇచ్చాను. ఉస్మాన్ చూ గారు నవ్వుతూ, ఆ ప్రశ్నలన్నింటికి సరైన సమాధానములు ఇచ్చిరి. వారికి కృతజ్ఞతలు తెల్పుటకు నా వద్ద పదాలే లేకుండెను. ఆ సమాధానాలు నాపై చాలా ప్రభావంను చూపాయి. ఆ తరువాత వారు నాకు ఖుర్ఆన్ మజీద్ అనువాదంను మరియు కొన్ని ఇతర పుస్తకాలను పఠించుటకు ఇచ్చిరి. వీటిని తప్పకుండా చదువుము. ఆ తరువాత వీటి పఠనము వలన మీలో కల్గిన అభిప్రాయాలను కూడ తప్పకుండా వ్రాసి పంపమని కూడ తెల్పిరి. మొత్తానికి నేను పుస్తకాలను పఠించాను, నా ఆలోచనలు పూర్తిగా మారిపోయినవి. ఆ సమయంలో నాకు బైఅత్‌ను గూర్చి తెలియదు. తరువాత కాలంలో నేను బైఅత్ చేసినాను. హజ్రత్ ఇమాం మహ్ది అవతరణను గూర్చి మరియు ఇమాం మహ్ది స్వచ్ఛమైన జమాఅత్ లభించినందుకు నన్ను నేను ఎల్లప్పుడు అదృష్టవంతునిగానే భావించుకున్నాను.

దుఆలు ఆమోదింపబడు విషయాలను గూర్చి ప్రజలు అనేక సంఘటనలను వ్రాసి పంపినారు. మంజూర్‌షాద్ గారిట్లు వ్రాసిరి: ఒకసారి రబ్వా నుండి కరాచీకి రైలులో ప్రయాణం చేస్తున్నాను. 60 మంది పిల్లలు వెంట ఉన్నారు. రబ్వాలో పిల్లల కార్యక్రమము ఉండెను. మార్గమధ్యలో సామూహిక నమాజ్ సలుపగా వీరు అహ్మదీయులని అహ్మదియేతరులకు తెలిసిపోయినది. వీరికి వ్యతిరేకముగా చర్యలు తీసుకోవాలని వెంటనే మౌల్వీలు భోగీలో ఉపన్యాసాలు చేయడం ప్రారంభించారు. మేము చాలా ఆందోళనకు గురి అయ్యాము. ఉస్మాన్ చైనీస్ గారు కూడ మాతో గలరు. ఆ సమయంలో సెక్యూరుటి కోసం అనేకులను అనేక రకాలుగా డ్యూటిలో నియమించడం జరిగింది. నా డ్యూటి కూడ నిర్ణయించడని ఉస్మాన్ గారు తెల్పిరి. అందుకు నేను వారితో మీరు సీట్లలో కూర్చోని దుఆలు చేయడమే మీ డ్యూటి అని తెల్పితిని. ముల్తాన్ చేరుకున్న తరువాత చర్యలు చేపట్టాలని, కొట్టాలని మౌల్వీలు ప్రణాళిక రచించుకొనిరి. కొంత సమయం తరువాత ముల్తాన్ వెళ్ళిపోయింది, కాని మౌల్వీలు మౌనంగానే ఉండిపోయారు. వెళ్ళి చూడగా మౌల్వీలు నిద్రపోవుచున్నారు. మౌల్వీ ముల్తాన్‌లో దిగవలసి ఉండెను. కాని గాఢమైన నిద్రలోకి వెళ్ళడం వలన ముల్తాన్‌లో మెల్కోనలేకపోయెను. స్టేషన్ కూడ వెళ్ళిపోయింది. తరువాత స్టేషన్‌లో అతడు దిగిపోయాడు. ఈ విధముగా అల్లాహ్ తాలా మా అందరి ప్రాణాలను రక్షించెను.

అదే విధముగా అద్‌నాన్ జఫర్ గారిట్లు వ్రాసిరి: "హోమ్ మినిస్టర్ కార్యలయములో నా పని జరగడం లేదు. నేను మూడు నుండి నాలుగు నెలలు సెలవులు తీసుకొని కార్యాలయమునకు వెళ్ళి పాస్‌పోర్టు అడిగిన ప్రతిసారి మీరు యు.కేలో ఉన్నట్లుగా మా వద్ద రికార్డు లేదని సమాధానం ఇచ్చేవారు. దాంతో నేను నిరాశకు గురి అయ్యాను. ఒకరోజు ఇస్లామాబాద్‌లో ఉస్మాన్‌గారిని కలుసుకున్నాను. నమాజ్ సల్పి ఇంటికి వెళ్ళుచుండిరి. నేను నా పాస్‌పోర్టు సమస్యను వారికి వివరించితిని. వారు అక్కడే నిలబడి ఎంతో గద్గదతతో, ఆర్తనాధాలతో దుఆ చేసిరి. నా కోసం ఇంతగా దుఆలు చేస్తున్నారు, ఏమి కాకూడదు, అనవసరముగా నేను వారిని ఇబ్బందికి గురిచేశాను అని నేను భయభ్రాంతులకు లోనైతిని. మరికొందరు కూడ దుఆలో పాల్గొనిరి. మరుసటి రోజు నా న్యాయవాది హోమ్ కార్యాలయమునకు ఫోన్ చేయగా ఎవరు ఫోన్ ఎత్తడం లేదు. చాలా సార్లు ఫోన్ చేయడం జరిగింది. అక్కడి నుండి వెళ్ళుచున్న డైరెక్టర్ గారు ఆ ఫోన్‌ను ఎత్తిరి. న్యాయవాది వారికి ఇలాంటి సమస్య ఎదురవుచున్నదని వివరించగా, రేపు ఉదయం కార్యాలయమునకు వచ్చికలువమని వారికి తెలుపమని డైరెక్టర్‌గారు సమాధానం ఇచ్చిరి. మరల ఇట్లనిరి. నేను కార్యాలయమునకు వెళ్ళాను. డైరెక్టర్ పేరు మిస్టర్ చర్డ్. నేను రిసిప్షన్‌లోకి వెళ్ళాను. అక్కడి రిసిప్షన్‌తో నేను డైరెక్టర్ గారిని కలువాలని తెలుపగా, వారు పెద్ద అధికారులు మీతో ఎందుకు కలుస్తారు, మీ పని ఏమితో చెప్పండి? అని సమాధానం ఇచ్చెను. అందుకు నేను వారే నన్ను రమ్మన్నారని చెప్పాను. ఏ ఒక్కరు కూడ వారికి సమాచారం అందించుటకు సిద్ధముగా లేకుండిరి. చివరికి ఒకరు సిద్ధమై అధికారికి సమాచారం అందించిరి. దాంతో మిస్టర్ చార్డ్ గారు స్వయముగా తన కార్యాలయ గది నుండి బయటకు వచ్చి తన వెంట నన్ను తన గదిలోకి తీసుకవెళ్ళెను. ఆ తరువాత సెక్యూరిటిని పిలిచి వీరికి చెందిన పాస్‌పోర్ట్ సిద్ధం చేయమని ఒక లేఖను ఇచ్చెను. ఆ తరువాత వారే స్వయముగా నన్ను సాగనపూటకు బయటికి వచ్చిరి. ఆ సమయంలో ఏ దేశ గొప్ప వ్యక్తి ఇక్కడికి వచ్చాడని ఇంత పెద్ద అధికారి స్వయముగా సాగానపూటకు బయటకు వచ్చారని సిబ్బంది మొత్తం ఆశ్చర్యపోయింది. వారే స్వయముగా ద్వారము తెరచి సాగనంపుచుండిరి. వారికి నేను చెప్పగలను. ఇదంతయు ఉస్మాన్ చూ గారి దుఆల ఫలితముగానే జరిగింది. నాలుగు నెలలుగా సమస్యను సృష్టిస్తున్న నా పాస్‌పోర్ట్ పని కేవలం ఒక్కరోజులోనే పూర్తి అయినది. పైగా ఉన్నతాధికారి ద్వారా పూర్తిగావించబడింది.

ఎన్ని సంఘటనలు ఉన్నవనగా వాటిని తెలుపుట సాధ్యమేకాదు. వారి సన్నిహితులకు చెందిన కొన్ని సంఘటనలను మీ ముందు ప్రస్తావించెదను.

సయ్యద్ హుస్సేన్ అహ్మదీ మురబ్బీ గారు ఈ విధముగా తెలియ జేసిరి. ప్రతి వారం మా వద్ద సమావేశాలు జరుగేవి. మా మురబ్బీల వద్ద మోటర్ సైకిల్స్ లేకుండెను. బస్సులలో ప్రయాణం చేసేవారు. రాత్రి చాలా సమయం వరకు సమావేశం జరుగేది, తిరుగు ప్రయాణంలో సభ్యుల మోటర్ సైకిల్లపై ప్రయాణం చేసెవారు. కాని ఉస్మాన్ చీని గారు ఏనాడు ఎదురు చూసేవారు కాదు. కాలినడకనే వెళ్ళేవారు. మార్గ మధ్యలో బస్సు వచ్చినప్పుడు బస్సులో, లేదా ఇతరుల వాహణాలపై గాని వెళ్ళేవారు. వారు చిన్నపాటి మిషన్‌హౌజ్‌లో ఉండేవారు. ఒకసారి వారు మాకు విందుకు ఆహ్వానించిరి. మేము వారితో మీరు ఎక్కడ ఉంటారని ప్రశ్నించగా, వారు ఇక్కడే, మహిళలు నమాజ్ సల్పు ఈ గదిలోనే, అని సమాధానం ఇచ్చిరి. మహిళలు నమాజ్‌కు వచ్చినప్పుడు మేము మా సామాన్లను ప్రోగుచేసి ప్రక్కన పెట్టుతాము. ఆ తరువాత ఇక్కడే మేము పడుకుంటాము, ఇక్కడే మేము భోజనం చేస్తామని తెల్పిరి. ఎంతో కృతజ్ఞతతో, వినయం, వినమ్రతతో చిన్నపాటి గదిలో ఉండేవారు.

చైనీస్ డెస్క్‌లో పని చేయుచున్న రషీద్ అర్షద్ గారిట్లనిరి. 33 సం॥ల సుదీర్ఘకాలం నాకు వారితో పని చేసే అవకాశము లభించినది. సామూహిక నమాజ్‌లో క్రమం తప్పకపోవడం, ఎంతో ఆసక్తితో ప్రార్థన చేయుటలో వారు మాకు ఆదర్శముగా వుండిరి. వర్షము పడినా, మంచు కురిసినా క్రమం తప్పకుండా నమాజ్ కొరకు మస్జిద్‌నకు వెళ్లేవారు. వృద్ధాప్యంలో, అనారోగ్యముగా ఉన్న సమయంలో కూడ ఉపశమనం తీసుకుంటూ మస్జిద్‌కు తప్పకుండా వచ్చేవారు. క్రమం తప్పకుండా

తహాజ్జుద్ సలుపేవారు. ఒకసారి మేము చాలా దూరం ప్రయాణం చేసి చైనాలోని ఒక ప్రాంతానికి చేరుకున్నాము. అక్కడ కూడ స్థానిక అహ్మదీయులతో కూడ చాలా సమయం వరకు సంభాషణలు కొనసాగించిరి. అందుకే బహుశా ఉదయం వారు నమాజ్ తహాజ్జుద్‌కు లేవరనుకున్నాను. కాని ఉదయం చూడగా ఉస్మాన్ గారు నమాజ్ తహాజ్జుద్ సల్పుచుండిరి. సంక్షిప్తముగా సల్పినారు కాని వదిలి వేయలేదు. ఉస్మాన్ గారు స్వయముగా ఈ విసయంను వారు వ్రాసిరి. వారు చైనా నుండి రబ్వాకు రాగానే ముందుగా రబ్వా వారు ఎంతటి గద్గదతొ నమాజ్‌లు సల్పేవారు పరిశీలించేవారు. ఏ విధముగా ఉపవాసాలు ఉంటున్నారు, ఏ విధముగా ఏతికాఫ్ ఉంటున్నారు, ఏ విధముగా దుఆలు చేస్తున్నారని కూడ చూసేవారు. అల్లాహ్ తాలా వారి దుఆలను స్వీకరిస్తున్నాడని వారు గ్రహించిరి. ఇది వారిపై చాలా ప్రభావాన్ని చూపింది. అందుకే నేను కూడ ఆ మహానుభావుల అడుగుజాడలో నడుస్తానని నిర్ణయించుకొనిరి. ఆ సమయంలో వారికి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (ర) గారి మార్గదర్శనం ఉండేది. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ మరియు హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ గార్ల సాన్నిహిత్యం దక్కింది. అదే విధముగా మౌలానా గులాం రసూల్ రాజీకి గారు, హజ్రత్ ముఖ్తార్ అహ్మద్ షా జహాంపూరి మరియు హజ్రత్ ముహమ్మద్ ఇబ్రాహీం బఖాపూరి , సయ్యద్ వలి ఉల్లాహ్ షా వంటి వారి సామీప్యం కూడ లభించింది. వారితో ఎడతెరుపు లేని ప్రయోజనంను పొందిరి. అట్టి మహానుభావుల సామీప్యం వలన వీరి వ్యక్తిత్వం మిక్కిలి వెలుగొందింది. అల్లాహ్ తాలాతో కూడ అధిక అనుబంధము ఏర్పడింది.

మరల ఇట్లనిరి. ప్రచారములో కూడ వారికి చాలా ఉత్సాహము వుండెను. దాదాపు మౌనముగా వుండేవారు, తక్కువగా మాట్లాడేవారు, కాని ప్రచారము మొదలు పెట్టినప్పుడు అసాధారణ శక్తి, ఉత్సాహము ఏర్పడేది, గంటల కొద్ది మాట్లాడేవారు. ఎన్నో సార్లు ఫోన్‌లో కూడ ప్రచారం చేసేవారు, ఆ సమయంలో వారు సమయాన్ని కూడ పట్టించుకునేవారు కాదు. ఆతిథ్య మర్యాదలు కూడ వారికి వారసత్వంగా లభించినవి. వీరు ఇలా తెల్పేవారు. మా తండ్రిగారు చాలా ఆతిథ్య మర్యాదలు చేసేవారు. ఎందుకనగా గ్రామములో ఎలాంటి హొటల్ ఉండేది కాదు. మా గృహమే ఒక హొటల్ అని వీరి తండ్రిగారు అనేవారు. ఆతిథ్య మర్యాదలలో ఉస్మాన్ గారి శ్రీమతి కూడ చాలా వరకు సహకరించేవారు.

వారు ఎంత అలసిపోయినను అందరి మనోభావాలను దృష్టియందుంచుకునేవారు. ఒకసారి అర్థరాత్రి వరకు సమావేశం కొనసాగింది. కారులో కూర్చోవడం ప్రారంభించగానే మా ఇల్లు ఇక్కడికి దగ్గరిలోనే ఉంది. అక్కడి వెళ్ళుదాం రండని ఆహ్వానించిరి. రషీద్ గారు ఇలా తెల్పిరి. మేము వెళ్ళకూడదని భావించాము, కాని వెళ్ళవలసి వచ్చింది. అక్కడికి వెళ్ళిన తరువాత వీరు భోజన ఏర్పాట్లు కూడ చేసిరి. చాలా సమయం వరకు అక్కడే ఉన్నాము. రాత్రి ఒంటిగంటకు చేరుకున్నా కూడ వారు తిరస్కరించలేదు. పైగా త్వరగా వెళ్ళేవారు కాదు.

నసీర్ అహ్మద్ బదర్ మురబ్బి గారిట్లు వ్రాసిరి. చైనీస్ భాషా నేర్చుకోవాలని నన్ను ఆదేశించినప్పుడు నేను వారిని సంప్రదించితిని. చైనాలో అనేక ప్రాంతాలలో ప్రచారం చేయు సౌభాగ్యము కూడ లభించింది. ఆ సమయంలో నేను ఉస్మాన్ చైనీస్ గారి మార్గదర్శకంలో, వారి సూచనలతో నేను చాలా లాభమును పొందినాను. ఉత్తరముల ద్వారా వారు మాకు మార్గదర్శకం చేసేవారు. కొన్ని వేల మంది చైనీస్ ప్రజలకు చైనీస్ భాషలో పుస్తకాలను, ఫోల్డర్స్‌ను పంచిపెడుతూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశమును చేరవేశాము. నలువైపుల ఉస్మాన్ చైనీస్ గారి ప్రస్తావన జరుగుతుండేది. చైనాలో ఇస్లాం యొక్క పేరుగాంచిన స్కాలర్స్‌గా వీరు ఖ్యాతి గడించిరి. వారు తయారు చేసిన చరిత్రాత్మక చైనా లిటరేచర్ వారిని ఎన్నడు మరణింపజేయదు. వారి కలము ద్వారా వెలువడిన పాఠిక పుస్తకములు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆధ్యాత్మిక నిధుల నుండి సేకరించిన అనువాదములను వారు ప్రజలకు అందించినారు. వీరి చైనీస్ భాషా ప్రావీణ్యత, తనలో ఒక ప్రత్యేక ఆకర్షనను కలిగి ఉంది. ఈ విషయం నాకు అక్కడి ఒక అహ్మదియేతర మదర్సాకు నేను మొదాటి సారి వెళ్ళినప్పుడు ఎలాంటి అవరోదము లేకుండా ఆహ్వానించినప్పుడే నాకు అర్థమైనది. ముసల్మానుల నివసిస్తున్న ప్రాంతములో మదర్సా ఉండేది. నసీర్ గారు అక్కడి వెళ్ళారు. ఆ తరువాత కాలంలో మరోసారి వెళ్ళినప్పుడు ముసల్మానులు మరియు వారి ఇమాం ఎంతో ఆప్యాయతతో పలుకరించిరి. అందుకు నేను వారిలో ఒకరిని నేను మొదటి సారి వచ్చినప్పుడు ఇంతటి ఆప్యాతను చూపలేదు మరి ఇప్పుడెందుకు ఇంతటి ఆప్యాతను చూపుతున్నారని ప్రశ్నించగా, ఆ మిత్రుడు మీరు చైనీస్ భాషలో ఉన్నటువంటి పుస్తకాలను ప్రత్యేకించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనల కూర్పును ఇచ్చినప్పుడు వాటిని మౌల్వీ గారు జుమా ప్రసంగంలో చదివి వినిపించారు. వాటిని ఆలకిస్తున్నప్పుడు మాలో తెలియని ఒక ఉత్సాహం పరుగులెత్తింది. మేము ఇంతకు ముందు మా జీవితంలో ఇంత గొప్ప రచనలు ఎక్కడ చూడలేదు , వినలేదు. అందుకే ఇలాంటి మరికొన్ని పుస్తకాలు కావాలని మేము మీ నుండి ఆశిస్తున్నామని సమాధానం ఇచ్చిరి.

ఉస్మాన్ చైనీస్ గారి స్వగ్రామము కూడ వెళ్లే అవకాశం లభించింది. వారి బంధువుమిత్రులతో కూడ కలుసే అవకాశం లభించినది. అందరు ఉస్మాన్ చూ గారిని ఎంతో గౌరవముగా, మర్యాద పూర్వకముగా గుర్తుచేసుకోసాగిరి. ఒక్కొక్కరు వచ్చేవారు, ఉస్మాన్ గారితో వారికి ఉన్నటువంటి బంధుత్వంను తెలియపరుస్తూ ఆనందమును వ్యక్త పర్చేవారు. నేను అక్కడ ఉన్నన్ని రోజులు నాకు రాచ మర్యాదలు చేసిరి. కేవలం ఉస్మాన్ చైనీస్ గారితో నాకు పరిచయం ఉన్నదని మరియు జమాఅత్ అమ్మదియ్యా యొక్క ప్రతినిదిని అనే కారణంతోనే. ఉస్మాన్ చీనీ గారు చేసిన పవిత్ర ఖుర్ఆన్ అనువాదము చైనా భాషలో చాలా సులభ, సాధారణ భాషలో అందరికి అర్థమయ్యేలా ఉన్నది. అందులో చైనా భాష సాహిత్యము కూడ కనిపించును. చైనా భాషలో పవిత్ర ఖుర్ఆన్ అనువాదములు ఇంకా ఎన్నో వున్నా ఉస్మాన్ చీనీ గారి అనువాదము మొత్తం చైనాలో చాలా ప్రాధాన్యత, ప్రాబల్యము పొందెను. చాలా మంది చైనా పండితులు ఒకవైపు జమాఅత్‌ను వ్యతిరేకిస్తున్నప్పటికి ఈ అనువాదంను చాలా ఇష్టపడేవారు. పవిత్ర ఖుర్ఆన్‌ను అర్థం చేసుకోవాలనే తపనను వారి కల్గి ఉన్నారు. మరల వారిట్లు తెల్పిరి. ఆ ప్రాంతములో పర్యటిస్తున్న సమయంలో ఒక మహానుభావ ఇమాం నావద్ద ఉస్మాన్ గారి అనువాదంను చూసి వారి కళ్ళలో కాంతులీనెను. వారు ఉస్మాన్ గారి అనువాదం తన వద్ద చూసి చాలా మురిసిపోయిరి. పైగా చాలా కాలం నుండి ఈ నువాదం కోసం ఎదురుచూస్తున్నానని పదే పదే తెలియజేస్తూ తనకు ఈ ఖుర్ఆన్ గ్రంథమును బహూకరించమని అడిగిరి. అందుకు మేము మా వద్ద ప్రస్తుతం ఒక్కటే ఉన్నది, కావున మీరు మీ చిరునామను ఇవ్వండి, ఉస్మాన్ చైనీస్ గారినుండి తెప్పించి మీకు పంపెదమని తెలియజేసాను. మరల ఆ వ్యక్తి కొంత సమయం నాకు ఈ ఖుర్ఆన్ గ్రంథమును అరువుగా ఇవ్వండి నేను దీనిని ఫోటోకాపి తీసుకొని ఇచ్చెదనని అభ్యర్ధించిరి. సుమారు 1450 పుటలను ఫోటోకాపి చేయించుకోవాలనే వారి ఆసక్తిని చూసి మా వద్ద ఉన్న ఖుర్ఆన్ గ్రంథమునే వారికి బహుకరించితిమి. అందుకు వారు ఎంతగా ఆనందించ సాగిరనగా వారికి ఎనలేని సంపద లభించినట్లుగా వారు పదే పదే కృతజ్ఞతలు తెలుపసాగిరి. ఇది విలువకట్టలేని సంపదయే. ఆనందమును వారు అదుపు చేసుకోలేక పోయారు.

అదే విధముగా వారు అనేకులతో సంప్రదింపులు జరిపిరి. నేటికి కూడ వారి సంప్రదింపులు కొనసాగుచున్నవి. అక్కడ ఉన్నటువంటి ముబల్లిఘ్‌లు కూడ మేము ఎక్కడికి వెళ్ళిన ఉస్మాన్ చైనీస్ గారి గురించి చర్చించుకోవడంను చూస్తున్నామని తెల్పిరి.

జఫ్రుల్లాహ్ గారిట్లనిరి. వీరు కూడ అక్కడి ముబల్లిఘ్. ప్రస్థుతం పాకిస్తాన్‌లో ఉన్నారు. 2004లో ఉస్మాన్ గారు పాకిస్తాన్ వలస వెళ్ళినప్పుడు ఇస్లామాబాద్ నుండి రబ్వా వెళ్లుచుండగా కలర్‌కహార్ ప్రాంతములో జామిఅలో చదువుచున్నప్పుడు వచ్చి ఏకాంత ధ్యాస చేసే ప్రాంతము నాకు చూపిరి. వారు తమ దుఆల ఆమోదపు ఒక సంఘటనను కూడ తెల్పిరి. వివాహం జరిగి 10సంవత్సరాలు గడుస్తున్నా సంతానం లేని ఒక ఇంటికి ఎలా వెళ్ళారో వారు తెల్పిరి. ఏకాంత ధ్యాసలో ఉండగా వారు ఉస్మాన్‌గారిని సంతానం కోసం దుఆ చేయమని వేడుకొనిరి. అందుకు ఉస్మాన్ గారు దుఆ చేయగా ఒక రోజు స్వప్నంలో వారి ప్రాంగణంలో చౌద్రి జఫరుల్లాహ్

ఖాన్ గారు పడుకోని ఉన్నారు. అల్లాహ్ తాలా మీకు ఒక కుమారుడిని ఇచ్చెదనని అల్లాహ్ తాలా తెల్పినట్లుగా వీరు వారికి ఈ శుభవార్తను అందజేసిరి. కొన్ని రోజుల తరువాత అల్లాహ్ తాలా వారికి ఒక కుమారుడిని ప్రసాదించెను. వీరు కలర్‌కహార్ ప్రాంతములో ఏకాంత ద్యాస చేయు విషయం కూడ నాకు గుర్తున్నది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజి. హయాంలో అనగా మా బాల్యములో ఒకసారి నేను కూడ వెళ్ళినాను. క్రింద ఒక చిన్న గదిలో కూర్చొని వుండిరి. పవిత్ర ఖుర్‌ఆన్ చేతిలో ఉన్నది. దుఆలు చేయుచుండిరి. మేము, చిన్నా పెద్దలం అందరం దుఆ కొరకు వారిని విన్నవించుకొంటిమి. ఎంతో చిరునవ్వుతో, ఆప్యాయతతో సమాధానమిచ్చేవారు.

డా॥ నూరి గారిట్లు తెలిపిరి. సుమారు 14, 15 సం॥ల క్రితం అనగా 2004 సం॥లో వారికి చెకప్ చేయబడెను. వారికి గుండె జబ్బు గలదని నిర్ధారణ అయ్యెను. ఇటువంటి జబ్బుకు ఎవరు చికిత్స చేయరు. నాకు చాలా బాధ కల్గింది. కేవలం దుఆ మరియు కొన్ని చిన్న చిన్న మందులు కాకుండా మరేమి చేయలేని పరిస్థితి. ఇలాంటి వారు బ్రతకడం చాలా కష్టం. కొన్ని సంవత్సరాల కన్న ఎక్కువగా ఇలాంటి వారు జీవించరు. కాని నేను ఉస్మాన్ గారిని పదే పదే కలిసేవాడిని, అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారు తమ వ్యాధిని తమ పనిలో ఎన్నడు ఆటంకముగా నిలువనివ్వలేదు. సదా పనులు కొనసాగించి నందుకు నేను ఆశ్చర్యానికి గురైతిని. జబ్బు వలన పని చేయలేనని ఏరోజు చెప్పలేదు. ప్రార్థనలలో కూడ ఎలాంటి తగ్గింపు రాలేదు. ఒకరు నాకు ఇలా కూడ వ్రాసారు. ఒకరోజు మంచు వర్షం కురిసింది. బహుశా ఉస్మాన్ గారు ఈ రోజు రాలేరని భావించాము. ఈ రోజు ఫజర్ సమయంలో మంచు అధికముగా కురిసింది. నడవడం కూడ కష్టతరమాయేను. కావున ఎవరు వచ్చి ఉండరు, చివరికి మస్జిద్‌నైనా తెరచి వద్దామని మస్జిద్‌కు వెళ్ళగా మస్జిద్ ప్రాంగణంలో మంచు పై కాళ్ళ ముద్రలు గలవు. లోనికి వెళ్ళి చూడగా ఉస్మాన్ గారు మంచు కురిసిన కూడ చాలా ముందుగానే వచ్చారు. నమాజ్ తహజ్జుద్ కూడ సల్పుచుండడంను చూశాను.

అతావుల్ ముజీబ్ రాషిద్ గారిట్లు వ్రాసిరి. వారు సారంశమును వ్రాసారు, చాలా సంక్షిప్త సారంశము. వారి మృతివలన చాలా పెద్ద శూన్యం ఏర్పడింది. ఎంతో ఉన్నతమైన మహానుభావులు. ఉస్మాన్ గారి విశిష్టతలను గూర్చి ఆలోచించగా ఈ క్రింది విషయాలు గుర్తుకు వచ్చాయి. వారు చాలా దుఆలు చేయువారు, దుఆల ఆమోదము పొందు వ్యక్తి, నమాజులలో క్రమం తప్పనివారు, అనారోగ్యము, బలహీనతను లెక్క చేయకుండా మస్జిద్‌నకు వెళ్లేవారు, మహా పుణ్యాత్ములు, దైవభీతి, నిష్కపటము గలవారు, ప్రతి ఒక్కరి మేలు ఆశించేవారు, మంచి సలహాలిచ్చేవారు, అతి సాదా, నిరాడంబర వ్యక్తి, ఆతిథ్యమిచ్చేవారు, చాలా ఆసక్తితో ఆతిథ్యమిచ్చేవారు, దృఢ సంకల్పము గల వారు, బలహీనత ఏర్పడినను ధార్మిక సేవ చేయుటలో నిమగ్నమయ్యేవారు, ఖిలాఫత్ పట్ల దర్శన నిమిత్తము కాక నిజమైన విశ్వసనీయత కలిగివున్నవారు. ఎల్లప్పుడు చిరునవ్వుతో కలిసేవారు. అనేక విశిష్టతలు వారిలో వుండెను. వారు తెల్పినట్లుగా ఇది వాస్తవం.

అల్లాహ్ తఆలా ఉస్మాన్ చీనీ గారి స్థాయి అంతస్థులను పెంచుచుపోవుగాక! వారి సతీమణికి కూడ సహనము కలిగించుగాక! వారికి సహాయకుడిగా, రక్షకుడిగా వుండుగాక! వారి దుఆలు, పుణ్యములకు వారి పిల్లలను వారసులుగా చేయుగాక! వారి అడుగుజాడలలో నడుచువారిగా చేయుగాక! ఇప్పుడు నమాజ్ తరువాత నేను వారి జనాజ నమాజ్ కూడ చదివింతును. ఇన్ షా అల్లాహ్.

**ప్రకటణ:**

రమజాన్ మాసంలో ప్రతి ఒక్కరు ఫిత్రానా చెల్లించవలెను. ఇందుకుగాను పెద్దలకు ధర్మశాస్త్రము ప్రకారం ఒక్కొక్కరికి 70రూపాయల చొప్పున మరియు పిల్లలకు సగం అనగా 40 రూపాయాలు చొప్పున ఫిత్రానా చెల్లించాలని ఈ సంవత్సరము అహ్మదియ్య జమాఅత్ హైద్రాబాద్ కమీటి నిర్ణయించిది. కావున అందరు తమ తమ వంతుగా ఫిత్రానా చెల్లించాలని కోరడమైనది.

## అహ్మదియ్య జమాఅత్ ఖలీఫాల దుఆల ఆమోద విశ్వాసభరిత సంఘటనలు

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్హు తమ ఒక దర్స్‌లో ఇఖ్లాస్ అధ్యాయ విశ్లేషణలో ఇట్లు తెలిపిరి. “హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మహిమలలో ఒకటి వారి దుఆల ఆమోదము. ఇందులో పోటీకి ప్రపంచ వ్యాప్త క్రైస్తవులు, ఆర్యులు, మొ॥ వారికి పదే పదే సవాలు విసరడమైనది. కాని వారికి పోటీగా నిలిచే అర్హత ఎవరికి లేకుండెను.” (జమీమా అఖ్బారె బదర్ : పుట 39)

**హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహ్ దుఆల ఆమోద సంఘటన:**

గౌ॥ ఖాజీ గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ దుఆల ఆమోద సంఘటనల పరంపరలో ఒక సంఘటన ఇట్లు వ్రాసిరి. “లఖ్నౌ నివాసి షేఖ్ ముహమ్మద్ ఉమర్ గారు లాహోర్ మెడికల్ (కళాశాల)లో చదివేవారు. (తదనంతరం అహ్మదియ్య జమాఅత్‌లో వీరు డా॥ ముహమ్మద్ ఉమర్‌గా, వినమ్రులుగా, బాబూ అబ్దుల్ హమీద్ రైల్వే ఆడిటర్ గారి అల్లునిగా పేరు పొందిరి. ఆరంభము నుండే స్వతంత్ర స్వభావము కలిగి యుండిరి. ఎవరి ఎదుట మోకరిల్లే వారు కాదు. నమాజ్, ఉపవాసములలో క్రమం తప్పేవారు కాదు. తహజ్జుద్ కూడ చదివేవారు. అతిథి మర్యాదలు చేసేవారు, పేద రోగుల పాలిట సహానుభూతి చూపేవారు. దుఆ కొరకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ సేవలో హాజరయ్యేవారు. మెడికల్, ఉపాధ్యాయులు, పెద్దలతో వారికి పడేదికాదు. ఏదో ఒక సాకుతో నన్ను ఫేయిల్ చేస్తారని వారు భావించేవారు. రెండు సం॥లు వరుసగా ఫెయిల్ చెయ్యగా ఉద్దేశపూర్వకముగానే హజ్రత్ ఖలీఫా అవ్వల్ భావాలను ఉద్రేకింపజేయుచు వారి సమావేశములో నన్ను ఉద్దేశించి స్పష్టమైన గట్టి పదములలో అవిశ్వాస తరహాలో ఇట్లనిరి. ‘దేవుడు లేనే లేడు, వున్నా అతని శక్తి మెడికల్ పర్యవేక్షకుల ముందు నడవడం లేదు.’

హజ్రత్ మౌల్వీ గారు విని కనులు పైకి లేపి ఇట్లనిరి. “సరే”. అనంతరం తమకు సంబంధించిన పనిలో నిమగ్నమైరి. అదే సం॥ ముహమ్మద్ ఉమర్ గారు ఉత్తీర్ణులై, డా॥ అయిరి. తరువాత ఏదో ఒక విధముగా ఈ విషయము నాకు చెప్పుటకు, ఏ ముఖముతో హాజరు కావాలని నా వద్దకు వచ్చిరి. సరే వేల్దాం పదా అని నేనన్నాను. కూర్చొనగానే ముహమ్మద్ ఉమర్ ఉత్తీర్ణులైనాడని అన్నాను. వారు రజియల్లాహు అన్హు వారినుద్దేశించి ‘చూడుము నా శక్తిమంతుడైన దేవుని శక్తి ప్రదర్శనను’ అని అనిరి.

*(హయాతె నూరుద్దీన్ పుట 432, 433)*

**హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ దుఆల ఆమోద సంఘటన:**

హజ్రత్ సయ్యదహ్ మెహెర్ ఆపా రజియల్లాహు అన్హు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ దుఆకు సంబంధించిన ఒక సంఘటనను ఇట్లు వ్రాసిరి. “ఈ దుఆల ఆమోద వ్యక్తి వైభవమును నిరూపించు మరో సంఘటన ఇదే కాలమునకు చెందినది. దేశ విభజన తరువాత క్లిష్ట పరిస్థితులు ఎదురైనవి. ఇస్లాం శత్రుత్వములో పట్టా పొందిన వారు విడిచిపెట్టేవారు కాదు. కేవలము అహ్మదియ్యత్ శత్రుత్వము వలన చి॥ గౌ॥ మియా నాసిర్ అహ్మద్ (రహ్మ), మిర్జా షరీఫ్ అహ్మద్ రజియల్లాహు అన్హును బంధించనైనది. వారు వ్యాకులతకు గురి కావడం సహజమైన విషయము. నా కుమారుడు, నా సోదరుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను నమ్మినందుకే బంధించబడినారను విషయములో వారు తృప్తి కలిగి యున్నారనుటలో సందేహము లేకుండెను. ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ధార్మిక నాయకులు. ధార్మిక మార్గములో పరీక్ష కూడ అనివార్యమే. ఇది ప్రవక్తృత్వ సాంప్రదాయము కూడ.

వేసవి రోజులలో, రబ్వా వేడి వాతావరణములో ఇషా సమయమున మేము రోజువారిగా వరండాలో కూర్చొనియుంటిమి. పై అంతస్తు అయినను వేడిలో తగ్గుదల లేకుండెను. రాత్రి భోజనము మేము కలిసే భుజించుచుంటిమి. అప్పుడు వారు వేడి ప్రతాపం, దాని వలన వ్యాకులతను వ్యక్తపరిచిరి. అనుకోకుండా నా నోట ఇట్లు వెలువడెను. ‘మియా నాసిర్ గారు (హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహ్మహుల్లాహ్), మియా గారు (హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ గారు రజియల్లాహు అన్హు) ఈ వేడిలో

ఎలా యున్నారో ?అక్కడ (కారాగారములో) ఏ వసతులు యున్నాయో దేవునికే తెలుసు. సమాధానముగా వారిట్లనిరి. "అల్లాహ్ తఆలా వారిని కరుణించుగాక! వారి నేరము లేక పోవడమనే నేరములోనే బంధీలైరి. నా దేవునిపై నాకు పూర్తిగా నమ్మకము, విశ్వాసమున్నది. అతడు త్వరలోనే వారిని విడుదల చేయును."

ఆ తరువాత నేను చూచినదేమనగా వారి ముఖ రంగు మారిపోయినది. వారు ఇషా ప్రార్థన కొరకు నిలబడిరి. రోధనతో కూడిన ఆ దృశ్యమును నేను మరచిపోలేను. అప్పుడు నా కనులు చూచిన దాని స్థితిని వ్రాయలేను. ఆ రోధనలో బాధ, వ్యాకులత కూడ యుండెను. అందులో విశ్వాసము, సంపూర్ణ నమ్మక బహిర్గతము కూడ యుండెను. అందులో ప్రేమ, ఆప్యాయత స్థితులు కూడ యుండెను. ఇదే దృశ్యమును నేను తహజ్జుద్ సమయములో కూడ చూచినాను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు దుఆలను గట్టి శబ్దముతో, ఎంతో నిరాడంబరత, రోధనతో యాచించుచుండిరి. వారి దుఆల రాత్రి మౌనములో ఎంత గట్టిగా యుండెననగా ఈ శబ్దమును మా ఇంటి చుట్టు ప్రక్కల పిల్లల గృహాలకు తప్పక చేరినది కావచ్చు.

పొద్దెక్కిన తరువాత తపాలా సమయము కాగానే అందినమొదటి టెలిగ్రామ్ హజ్రత్ మయా గారు, చి॥ నాసిర్ అహ్మద్ గారు విడుదలైనారను శుభవార్తతో వచ్చెను. ఎంత తొందరగా నా దేవుడు దుఆ ఆమోద సంకేతమును చూపెను. అల్‌హందులిల్లాహ్."

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ బహాయీలను ఉద్దేశించి ఇట్లనిరి. "బహాయీల నాయకుడు పవిత్ర ఖుర్‌ఆన్‌ను రద్దు చేసినచో నాతో దుఆల ఆమోద పోటీలో పాల్గొనుటకు సిద్ధముగా యున్నచో మైదానములో రావచ్చును. ఈ పోటీలో అల్లాహ్ తఆలా నా దుఆను వినునని అల్లాహ్ తఆలా నిరూపించును. ఎందుకనగా నేను నిజమైన, సజీవమైన ఇస్లాం ధర్మమును పాటించుచున్నాను."

(అల్‌ఫుర్ఖాన్ రబ్వా మార్చి 1968 పుట 2)

కాని నేటి వరకు బహాయి నాయుకునికి మైదానములో వచ్చే ధైర్యము కలుగలేదు.

**హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహు తఆలా దుఆల ఆమోద సంఘటనలు.**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహు తఆలా 20 జూలై 1986 ఖుత్బా జుమాలో దుఆ ఆమోద ఫలితముగా ఒక మిత్రునికి మహిమాన్వితముగా కనుల ఆరోగ్యమును ప్రస్తావించుచు ఇట్లనిరి.

"ఢాకాకు చెందిన ఒక అహ్మదీ తన అహ్మదీయేతర మిత్రుని గురించి ఇట్లు వ్రాసిరి. నేను వరుసగా లిటరేచర్ ఇచ్చుచుంటిని. క్యాసెట్లు కూడ వినిపించుచుంటిని. తద్వారా వారి హృదయము మారిపోయినది. జమాఅత్ లిటరేచర్‌తో వారికి అనుబంధము ఏర్పడినది. వారు ఉత్సాహముతో లిటరేచర్ అడిగి చదవడం మొదలు పెట్టిరి. ఇంతలోనే వారి కనులకు ఒక రకమైన వ్యాధి సోకినది. మీ కంటి చూపు పోవునని వైద్యులు సూచించిరి. ప్రపంచ వ్యాప్త విద్యానుసారము మీ కంటి చూపును రక్షించుటకు మాకెలాంటి సాధనము లభించడం లేదనిరి. ఈ అహ్మదియేతరుని విషయము ప్రజలకు తెలియగా ఇంకా అహ్మదియ్య జమాఅత్ పుస్తకములు తెప్పించి చదువమని అనసాగిరి. అహ్మదియ్య జమాఅత్ పుస్తకములు చదివినందున నీ కనులలో నరకము ప్రవేశించి నీ చూపును నాశనము చేసినది. అందుకు శిక్షగా నీకిది లభిస్తున్నది. వారీ విషయమును ఎంతో వ్యాకులతతో తన అహ్మదీ మిత్రునితో చేసెను. వారిట్లు సమాధానమిచ్చిరి. నీవు పూర్తి సంతృప్తితో యుండుము. నీవు కూడ దుఆ చేయుము, నేను కూడ దుఆ చేయుదును. మా ఇమామ్‌నకు కూడ దుఆ కొరకు వ్రాయుదును. అప్పుడు అల్లాహ్ తఆలా ఎలా శుభము కలిగించునో చూడుము. ఈ సంఘటన తరువాత కొన్ని రోజులలో వారి కనుల స్థితి మారిపోవడం మొదలైనది. చూస్తుండగానే పూర్తి చూపు తిరిగి వచ్చినది. రెండవ సారి వారు పరీక్ష నిమ్మిత్తం వైద్యుల వద్దకు వెళ్లగా ఆ భయంకర వ్యాధి లక్షణము అసలు కనిపించడం లేదని అనిరి."

(జమీమా మాస పత్రిక ఖాలిద్ రబ్వా జూలై 1987)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహు తఆలా 25 జూలై 1986 ఖుత్బా జుమాలో ఇట్లనిరి.

"ఈరాన్ నుండి డా॥ ఫాతిమతుజ్జుహ్రా ఇట్లు వ్రాసిరి. నా ఏకైక కుమారుని కాలు బలహీనత వలన వ్యాధికి గురయ్యెను. రోజు రోజు స్థితి పడిపోయినది. తుదకు అతడు కుంటుకుంటూ నడవడం మొదలు పెట్టెను. వ్యాధుల నిపుణులకు చూపించబడెను. కాని నిర్ధారణ కాలేదు. వారు అతని ఆరోగ్యము గురించి నిరాశను వ్యక్తపరచిరి. నాకు అనుకోకుండా దుఆ గురించి ఆలోచన వచ్చెను. ఈ ఆలోచనతో నేను దుఆ చేసినాను. దుఆ కొరకు మీకు కూడ ఉత్తరము వ్రాసినాను. అల్లాహ్ తఆలా గొప్పతనము! వైద్యులు చికిత్స లేదని చెప్పిన రోగి అదే రోజు నుండి ఆరోగ్యము పొందడం ప్రారంభమయ్యెను. వైద్యులకు ఇతని వ్యాధి గురించి ఏమియును తెలియకపోయినందున వారు చికిత్స చేయలేక పోయిరి. ఆ రోజు నుండి చూస్తుండగానే చికిత్స చేయకున్నను మెరుగు కావడం మొదలైనది. ఈ ఉత్తరము వ్రాయుచున్న సమయమున అతడు పూర్తిగా ఆరోగ్యముగా యున్నాడు."

(జమీమా మాస పత్రిక ఖాలిద్ రబ్వా జూలై 1987)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహు తఆలా తమ ఒక ఉపన్యాసములో దుఆ ఆమోదమునకు చెందిన అత్యంత విశ్వాస భరిత, స్ఫూర్తిదాయక, మహిమాన్విత సంకేతము గల సంఘటనను ఇట్లు ప్రస్తావించిరి.

"ఘానాకు నేను చేరినప్పుడు క్రైస్తవ ధర్మమునకు చెందిన అక్కడి ఒక చీఫ్ నానా ఏజేఖో గారు మొదటి రాత్రి నన్ను కలవడానికి వచ్చిరి. నమాజ్ తరువాత సమావేశములో నేను ప్రత్యక్షముగా మీ చేతిపై బైఅత్ చేయాలని కోరిరి. నేను మురబ్బి గారితో కారణము అడగగా వారు వినిపించిన విషయము నేను మీకు తెలిపెదను. వీరొక ప్రత్యేకమైన అగ్ని పూజ చేసే కుటుంబమునకు చెందినవారు. వీరిలో చాలా ఆచారాములు, ఘోర అనుమానములు యున్నవి. వీరి భార్య గర్భము ప్రతి సారి వృధా అయ్యేది. ఎప్పుడు కూడ గుడువు పూర్తి అయ్యేది కాదు. ఈ బాధను వారు క్రైస్తవ పాద్రీలకు చెప్పిరి. మంత్ర తంత్రము చేయువారి వద్దకు పోయిరి. కాని ఫలితము దక్కలేదు. ఒక సారి ఇట్లనిరి. నేను క్రైస్తవుడను. కాని దుఆల పరంగా క్రైస్తవ మతం మీద నమ్మకం సడలిపోయినది. మీరు దుఆ చేయుదురు, దేవుడు ఆమోదిస్తాడని మీ గురించి నేను విన్నాను. మీ ఇమామ్ గారికి ఇదంతా వ్రాసి పంపి, మేము ఆపదలో చిక్కుకున్నాము, ఆమె కొరకు దుఆ చేయగలరని తెలుపగలరు. వారు వారి దుఆ ఉత్తరము నాకు తెలిపినారు. ఇలా ఎందుకు జరిగినదో నాకు తెలియదు. మీకు బాలుడు కలుగునని నేను వారికి సమాధానము వ్రాసినాను. చాలా అందమైన, సుదీర్ఘ ఆయువు పొందు బాలుడు పుట్టును. అనంతరం భార్య గర్భము దాల్చినప్పుడు బాలుడే కాదు భార్య కూడ మరణించునని వైద్యులు చెప్పిరి. బాలుడు ఇప్పుడు యున్న స్థితి వలన మీ భార్య ప్రాణానికే ముప్పు యున్నది. కనుక ఈ గర్భము వృధా చేయమని అనిరి. ఇది అసంభవం. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఉత్తరము వచ్చినది. నా భార్యకు ఎలాంటి నష్టము కలుగదు. నా కుమారునికి కూడ ఎలాంటి నష్టము జరగదు. వారు ప్రతి వారం వచ్చి దుఆ కొరకు గుర్తు చేయించేవారు. ఈ విధముగా అల్లాహ్ తఆలా వారికి అందమైన, ఆరోగ్యకరమైన బాలున్ని ప్రసాదించెను. వారి భార్య కూడ మంచి ఆరోగ్యముతో యున్నారు. నాకు గుర్తున్నంత వరకు వారికెలాంటి బాధ కలుగలేదు. వారి టెలిగ్రామ్ ఇక్కడికి ఇట్లు వచ్చెను. --- అనగా దేవుడు నాకు గంతులు వేయుచున్న బాలున్ని పుట్టించెను. నా హస్తము పైన బైఅత్ చేయాలని వారు కోరుచుండిరి. అందుకే ఆలస్యము చేసిరి." (జమీమా మాసపత్రిక ఖాలిద్ రబ్వా 1988)

### 124 వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 124వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 28, 29, 30, డిసెంబర్ 2018 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, **Vol. 3. Thursday, 31 MAY 2018 Issue No. 22**

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

**ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)**

**మీరు రెండవ శక్తిని చూడటము కూడ అనివార్యము. దాని రాక మీకొరకు చాలా ఉత్తమమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయదినము వరకు ఉండునది. నేను వెళ్ళేవరకు ఆ రెండవ శక్తి వెలువడదు. నేను వెళ్ళిన తరువాత అల్లాహ్ ఆ ద్వితీయ సృష్టిని మీకొరకు పంపిస్తాడు. అది ఎల్లప్పుడు మీతో ఉండును.**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పరి: "ఖలీఫా" ఉత్తరాధికారిని అందురు. సరైన అర్థం దృష్ట్య సందేశహరుల ప్రావీణ్యతలను ఎవరైతే తనలో ఛాయగా చిత్రీకరించుకొందురో వారే సందేశహరుల ఉత్తరాధికారులు. అందువలనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివసల్లం క్రూర చక్రవర్తులకు "ఖలీఫా" భిరుదును వర్తింపజేయుటకు సమూఖత చూపకుండిరి. ఎందుకనగా ఖలీఫా సందేశహరుల ప్రతి రూపము. అంతేగాక ఏ మానవునికి ఈ భూమండలంపై శాశ్విత జీవనం లేనందున అల్లాహ్ తాలా భూమండలంపై గల ప్రాణులన్నింటిలో శ్రేష్ఠులు, సర్వోన్నతులైన సందేశహరులకు ప్రళయకాలం వరకు ప్రతి రూపాల ద్వారా శాశ్వితంగా జీవింపజేయదలిచెను. తద్వారా ప్రపంచీకులు ఏనాడు, ఏ కాలంలో కూడ ప్రవక్తుత్వపు శుభములను నుండి దూరముండ కూడదు. అనే ఈ కారణం వలనే అల్లాహ్ తాలా ఖిలాఫత్ పరంపరను ఎంచుకొనెను.

( షహాదతుల్ ఖుర్ఆన్, రుహాని ఖజయిాన్ సంపుటి 6, పుట 353)

అల్లాహ్ తాలా సాంప్రదాయమిది. మానవున్ని భూమిపై పుట్టించినప్పటి నుండి అతడు తన సందేశహారులకు, ప్రవక్తలకు సహాయమును అందిస్తు, వారికి విజయాన్ని చేకూర్చుతాడనే ఈ సాంప్రదాయాన్ని నిరంతరము కొనసాగిస్తు వచ్చాడు. దీనిని గూర్చి ఈ విధముగా ఉపదేశించుచున్నాడు. **" కతబల్లాహ్ లా అఘిలి బన్న అనా వరసులి"** ( అల్ ముజాదిలా:22) ఆ విజయమేమనగా అల్లాహ్ తర్కము భూమిపై పూర్తి కావాలని, దానిని ఎవరు ఎదుర్కోకూడదనే ప్రవక్తల, సందేశహరుల అభిప్రాయంను, అదే విధముగా గొప్ప చిహ్నముల ద్వారా వారి నిజాయితిని అల్లాహ్ తాలా బహిర్గతపర్చును. ఏ యదార్థమునైతే వారు ప్రపంచములో వ్యాపింపజేయదలిచారో దాని బీజము వారి హస్తములతోనే విత్తింపజేయును, కాని వారి హస్తములతో దానిని సంపూర్ణము చేయదు, అపజయ భయాన్ని కల్గించు సమయంలో వారికి మరణమిచ్చి, విరోధులకు పరిహసించుటకు, వేళాకోళానికి, నిందించుటకు, దూషించుటకు అవకాశము కల్పించును. వారు పరిహాసించిన తరువాత తన శక్తి రెండవ హస్తమును ప్రదర్శించి అసంపూర్ణ లక్ష్యాలను సంపూర్ణ స్థాయిలో అభివృద్ధి పరుచు సామాగ్రిని కల్పిస్తాడు.

అనగా రెండు రకాల శక్తిని ప్రదర్శిస్తాడు. (1) మొదటిది:- స్వయముగా ప్రవక్తల హస్తాల ద్వారా తన సృష్టి హస్తాన్ని ప్రదర్శిస్తాడు. (2) రెండవది:- ప్రవక్త మరణానంతరము కష్టాలు ఎదురైనప్పుడు, శత్రువులు బలాన్ని ప్రయోగిస్తు ఇక వీరి పని చెదిరిపోయినదని అలోచింతురు, ఇక ఈ సంఘము నాశనమగునని విశ్వసింతురు. సంఘ సభ్యులు కూడ కలవర పడుదురు. వారి ధైర్యము క్షీణించిపోవును, కొందరు దురదృష్టవంతులు మత భ్రష్టులగుదురు. అప్పుడు అల్లాహ్ రెండవసారి తన బలమైన సృష్టిని ప్రదర్శిస్తాడు, కూలిపోవు సంఘాన్ని పటిష్టపరుచును. కావున చివరి వరకు సహనము వహించువారు ఈ మహత్యమును చూడగలరు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు గారి సమయంలో ఈ విధముగానే జరిగినది. హజ్రత్ ముహమ్మద్ (స.అ) గారి మరణం అకాల మరణంగా భావించబడినది. ఎందరో అజ్ఞాన అరణ్యవాసులు మత భ్రష్టులైరి. అనుచరులు కూడ బాధతో పిచ్చివారిలా ప్రవర్తించసాగిరి. అప్పుడు అల్లాహ్ తాలా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అనుహుని ప్రతినిధిగా నియమించి రెండవసారి తన సృష్టి నిదర్శనమును చూపెను. నాశనమగు ఇస్లాంను రక్షించెను. ఇచ్చిన వాగ్దానమును పూర్తి చేసెను. **" వల యుమక్కినన్న లహుం దీనహుముల్లజి ఇర్తజలహుం వల యుబద్దిలన్నహుం మిమ్ బఅది ఖౌఫిహిం అమ్న"** ( అన్నూర్:58) అనగా భయస్థితి తరువాత మళ్ళి వారి పాదములను మేము స్థిరపరుచుదుము. హజ్రత్ మూసా అలైహిస్సలాం కాలంలో కూడ ఈ విధముగానే జరిగినది. హజ్రత్ మూసా అలైహిస్సలాం తమ వాగ్దానమును ప్రకారము ఇస్రాయిల్ సంతతిని గమ్యస్థానం చేర్చక ముందే ఈజిప్ట్ మరియు పాలస్తీన మార్గమధ్యలో మరణించిరి. వీరి మరణంతో ఇస్రాయిల్ సంతతిలో దు:ఖ సముద్రాలు ప్రవహించెను. ఈ అకాల మరణ దు:ఖముతో, హజ్రత్ మూసా అలైహిస్సలాం అకస్మిక ఎడబాటుతో ఇస్రాయిల్ సంతతివారు నలుబది దినముల వరకు రోధించుచుండిరని తౌరాత్‌లో ప్రస్తావించబడినది. ఇదేవిధముగా హజ్రత్ ఈసా అలైహిస్సలాంతో వ్యవహరించడము జరిగినది. వారిని శిలువ నెక్కించినప్పుడు వారి శిష్యులందరు చెల్లాచెదురయ్యారు. వారిలో ఒకడు మత భ్రష్టుడయ్యెను.

కావున ఓ ప్రియులారా! ఆది నుండి అల్లాహ్ పద్ధతి ఇదే. విరోధుల రెండు అసత్యానందములను నశింపజేయుటకు అల్లాహ్ రెండు శక్తులను ప్రదర్శిస్తాడు. కావున అల్లాహ్ తన ప్రాచీన పద్దతిని విడిచిపెట్టుట అసాధ్యము. అందువలన నేను మీ ముందు ప్రస్తావించిన విషయమును గూర్చి మీరు ధు:ఖించకుడు. మీ హృదయాలు కలత చెందరాదు. ఎందుకనగా మీరు రెండవ శక్తిని చూడటము కూడ అనివార్యము. దాని రాక మీకొరకు చాలా ఉత్తమమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయదినము వరకు ఉండునది. నేను వెళ్ళేవరకు ఆ రెండవ శక్తి వెలువడదు. నేను వెళ్ళిన తరువాత అల్లాహ్ ఆ ద్వితీయ సృష్టిని మీకొరకు పంపిస్తాడు. అది ఎల్లప్పుడు మీతో ఉండును. ఈ దైవ వాగ్దానము బరాహీనే అహ్మదియ్యాలో గలదు. ఆ వాగ్దానము నాకు సంబంధించినది కాదు. మీకు సంబంధించిన వాగ్దానమది. నేను నీ అనుయాయులు గల ఒక సంఘాన్ని ప్రళయ దినము వరకు ఇతరులపై ఆధిక్యత ప్రసాదిస్తానని అల్లాహ్ నుడివెను. కావున మీపై ఎడబాటు దినం తప్పక వచ్చును. ఆ తరువాత శాశ్వత వాగ్దాన దినము వెలువడును. మన అల్లాహ్ సత్యవాగ్దానములు చేయువాడు, విశ్వాసవంతుడు మరియు సత్యమైన అల్లాహ్. అతడు అన్ని వాగ్దానములను నెరవేర్చును. ఇవి ప్రపంచ అంతిమ దినములు, ఎన్నో ఆపదలు సంభవించు సమయమిది. అయినను దేవుడు చేసిన వాగ్దానములన్నియు పూర్తి అయ్యేవరకు ఈ ప్రపంచము ఉండును. నేను అల్లాహ్ నుండి ఒకశక్తి రూపంలో అవతరించాను. మరియు నేను అల్లాహ్ వైపు నుండి శరీర ఆకృతి దాల్చిన ఒక దైవ శక్తిని. నాతరువాత మరికొందరు అవతరింతురు. వారు ద్వితీయ శక్తిని ప్రదర్శింతురు. కావున మీరందరు అల్లాహ్ ద్వితీయ శక్తి కొరకు ఏకమై ప్రార్థనలు చేయండి. ప్రతి దేశములోని పుణ్యపురుషులు ఏకమై రెండవ దైవ శక్తి ఆకాశము నుండి అవతరించవలెనని, మీ అల్లాహ్ ఎంత శక్తి గలలవాడో మీకు చూపవలెనని ప్రార్థనలు చేయవలెను. మీరు మీ మరణం దగ్గరగా ఉన్నదని గ్రహించండి. ఏ సమయంలో ఆ గడియ వచ్చునో మీకు తెలియదు.

**( అల్ వసియ్యత్ సంచిక, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 304-306)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz